సత్వర పరిష్కారం కోసమే 'ఈ-లెర్నింగ్'

- శిక్షణ శిబిరం ప్రారంభించిన కలెక్టర్
- పాల్గొన్న జిల్లాస్థాయి అధికారులు

వివరాలు : 2లో..



శిక్షణ శిబిరం ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీదేవసేన

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

జనగామ

మంగళవారం 22, ఆగస్టు 2017

'మట్టి' మాటలు ఒట్టివేనా?

- నినాదాల వరకే మట్టి గణపతులు
- భారీగా కొలువుదీరిన రసాయన విగ్రహాలు
- పత్రికి, ప్రసాదానికీ.. ప్లాస్టిక్ సామగ్రే
- ఏటేటా తీవ్రమవుతున్న పర్యావరణ ముప్పు
- అధికారుల్లో నిర్లక్ష్యం, యువతలో బాధ్యతారాహిత్యం



జనగామలో విక్రయానికి సిద్ధంగా ఉన్న ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు

రసాయన విగ్రహాలతో పర్యావరణానికి ముప్పని ప్రతి ఒక్కరూ లెక్చర్ ఇస్తారు. తీరా చూస్తే భారీ విగ్రహానికి చందాలెన్ని జమ చేయాలో లెక్కలేస్తుంటారు. మట్టి గణపతి చేసే మేలు గురించి, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహం చేసే కీడు గురించి పాఠాలు చెబుతారు.. తర్వాత మా ఒక్క బొమ్మతో ఏమవుతుందిలే అని సమర్థించుకుంటారు. ఓ వైపు 'మట్టి గణపతే మహా గణపతి' అంటూ బ్యానర్ కనిపిస్తూ ఉంటుంది. మరోవైపు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహం కొలువుదీరుతుంది. ఇక సంబంధిత అధికారులు సైతం మనదేం పోయిందిలే.. అని నిర్లక్ష్యం చేస్తున్నారు. వినాయక మండళ్ల ఏర్పాటులో కీలక పాత్ర పోషించే యువత అయితే 'మట్టి విగ్రహమా.. మనకెందుకులే' అని వదిలేస్తున్నారు. ఇలా ఎవరికి వారు పర్యావరణం అనే మాటను పెడచెవిన పెడితే 'మట్టి' మాటలు ఒట్టివి కాక ఏమవుతాయి?

-జనగామ కల్చరల్

2

వివరాలు : 2లో..

పనులు వేగవంతం చేయాలి

- రాష్ట్ర నీటి పారుదల శాఖ ముఖ్య సలహాదారు పెంటారెడ్డి
- రాజవరంలో దేవాదుల పంప్‌హౌస్‌ను పరిశీలించిన అధికారులు



దేవాదుల పంప్ హౌస్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్య సలహాదారు పెంటారెడ్డి

కాకతీయ యూనివర్సిటీకి

కొత్త కళ

- 'న్యాక్'ను మెప్పించేందుకు కసరత్తు
- 'ఏ ప్లస్' గ్రేడ్ సాధనే లక్ష్యంగా సన్నద్ధత
- రూ.3 కోట్లతో వర్సిటీ భవనాలు, రోడ్ల మరమ్మతులు
- ప్రగతి నివేదికలతో అన్ని విభాగాలు సిద్ధం

సెంటర్ స్ప్రెడ్‌లో...

తండ్రి మందలించాడని కొడుకు ఆత్మహత్య

వివరాలు : 3లో..

వివరాలు : 4లో..

కేంద్రంపై సీపీఎం గుర్రు..

- ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్
- దిష్టిబొమ్మల దహనం
- తహసీల్దార్లకు వినతిపత్రాల అందజేత



జనగామ డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

'మట్టి' మాటలు ఒట్టివేనా?

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారవుతున్న వినాయక విగ్రహాలు



- నినాదాల వరకే మట్టి గణపతులు
- భారీగా కొలువుదీరిన రసాయన విగ్రహాలు
- పత్రికి, ప్రసాదానికీ ప్లాస్టిక్ సామగ్రే
- ఏటేటా తీవ్రమవుతున్న పర్యావరణ ముప్పు
- అధికారుల్లో నిర్లక్ష్యం, యువతలో బాధ్యతారాహిత్యం



జనగామ కల్చరల్

మరో మూడు రోజుల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. వీధి వీధినా విఘ్నేశ్వరుని ప్రతిమలను ఏర్పాటు చేసి పత్రి, ఫలాలతో ఏకదంతుడిని పూజించడానికి అందరూ సిద్ధంగా ఉన్నారు. కానీ పర్యావరణం గురించి పట్టించుకునే వారు మాత్రం కనిపించడం లేదు. మట్టి గణపతినే పూజించాలని మొదలు పెట్టిన ప్రచారం నినాదంగానే మిగులుతోంది. అధికారుల నిర్లక్ష్యం, యువత బాధ్యతారాహిత్యమే దీనికి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. గణేశ్ మండపాల్లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, ప్లాస్టిక్ పూలు కలిపి గణేశ్ ఉత్సవాల అసలు అర్థాన్ని మార్చేస్తున్నారు. పువ్వులకు, పత్రికి, ప్రసాదానికి ప్లాస్టిక్కే మహాప్రసాదంగా మారిపోతోంది. ఇక నవరాత్రులు పూర్తయిన తర్వాత ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ కవర్లలోనే పులిహోర తింటారు. వాటర్ బాటిల్, ప్యాకెట్లలో నీళ్ల తాగి రోడ్డు మీదనే పడేస్తుంటారు. సర్వం ప్లాస్టిక్‌మయం చేస్తుంటారు. పోటీలు పెట్టుకొని మరీ ఎత్తయిన విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో అనివార్యంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారయ్యే విగ్రహాలనే నిలబెట్టాల్సిన పరిస్థితి దాపురిస్తోంది.

తయారీ సమయంలోనూ నష్టమే ...

విగ్రహాలను తయారు చేసే సమయంలోనూ పర్యావరణానికి నష్టం కలుగుతోంది. ద్రావకం (సాల్వెంట్), రంగు కణాలను పట్టి ఉంచే జిగురు, జిగురులోని కరగని కణాలు, ఇతర ప్రత్యేక పదార్థాలు వాడతారు. ఈ పదార్థాలన్నీ పర్యావరణానికి, ఆరోగ్యానికి హాని కలిగించేవే. వినాయకుడి ప్రతిమలకు పెయింట్ వేసే సమయంలోనూ, ఆ తర్వాత సూర్యరశ్మిలో కాలుష్యం ఉత్పత్తి అవుతూనే ఉంటుంది. ఈ రంగులో వేసే వారికీ కళ్లూ, ముక్కూ, గొంతూ, చర్మం మండుతుంది. ఈ పరిస్థితి దీర్ఘకాలం కొనసాగితే మూత్రపిండాలు, కాలేయం దెబ్బ తింటాయి.

పర్యావరణానికి ప్రమాదకరం..

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారయ్యే విగ్రహాలు పర్యావరణానికి చాలా ప్రమాదకరమైనవి. ఈ విగ్రహాలు తీర్చిదిద్దడానికి వాడే రంగుల్లో పాదరసం, సీసం, ఆమ్లం వంటివి చాలా ఉంటాయి. ఇవన్నీ నీటిలో కలిసినప్పుడు కాలుష్యం విపరీతంగా పెరుగుతుంది. అది పర్యావరణంపై ప్రభావం చూపుతుంది.

గణపతి పుట్టిందే నలుగు పిండితో...

శివపార్వతుల ముద్దుబిడ్డ వినాయకుడు. ఆయన జన్మంలోనే పర్యావరణ రహస్యం దాగి ఉంది. నలుగు పిండితో తయారు చేసిన బొమ్మకు పార్వతీ దేవి ప్రాణప్రతిష్ట చేసిందని పురాణాలు చెబుతున్నాయి. ఆ తర్వాత జరిగిన ఘటనలో గణపతికి ఏనుగు తలను అతికించారనేది అందరికీ తెలిసిందే. ఈ విధంగా వినాయకుడి పుట్టుక లోనే పర్యావరణ హితం ఉండగా అనవసర ఆడంబరాల వల్ల గణపతి విగ్రహాలతో పర్యావరణానికి పెను విపత్తు దాపురిస్తోంది.

మేల్కొంటేనే.. మేలు..

ఇప్పటికే జరగాల్సిన నష్టం చాలా వరకు జరిగిపోయింది. పర్యావరణంపై ముప్పేట దాడి జరుగుతోంది. అందువల్ల ఇప్పటికైనా ప్రతీ ఒక్కరు బాధ్యతగా మట్టి విగ్రహాలనే పూజించాల్సిన అవసరం ఉంది. అధికారులు సైతం ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది.



ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో అనర్థాలు

- యాదగిరి, అధ్యాపకుడు, రచయిత

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నీటిలో వేయడం వలన అవి కరగడానికి ఎక్కువ సమయం పడుతుంది. నీరు విషతుల్యమవుతుంది. విగ్రహాల రంగుల్లో ఉపయోగించే లెడ్, ఇతర రసాయనాలు నీటిలోని జీవరాసులకు తీవ్ర నష్టం కలిగిస్తాయి. ఇదే నీటిని వ్యవసాయ అవసరాలకు వినియోగిస్తే పొలాలకు కూడా నష్టం వాటిల్లుతుంది. నీటిలో ఉండే ఇతర మినరల్స్ శాతం దెబ్బతిని వాటి స్వచ్ఛత తగ్గుతుంది.



పర్యావరణానికి మేలు చేసేలా..

- గులాం సంధాని, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు, జనగామ

ప్రజలు మట్టి వినాయకులనే పూజించాలి. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను పూజించి వాటిని నీటిలో నిమజ్జనం చేయడంతో కాలుష్యం పెరిగిపోతుంది. అందువల్ల అందరూ మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలనే పూజించాలి.



రంగుల బొమ్మలు వద్దు

- పజ్జూరి గోపయ్య, చాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవాధ్యక్షుడు

రంగుల విగ్రహాలతో పర్యావరణానికి ఎంతో నష్టం జరుగుతుంది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారైన విగ్రహాల వాడకం వల్ల పర్యావరణానికి ఎంతో అనర్థం కలుగుతుంది. ఈ ఏడాది అంతటా మట్టితో చేసిన విగ్రహాలనే పూజించాలి.



విస్తృత ప్రచారం చేయాలి

- అబ్బాస్, కళాకారుడు

పర్యావరణ పరిరక్షణపై అధికారులు విస్తృత ప్రచారం చేయాలి. ప్రజలు కూడా వేలాది రూపాయలు ఖర్చు చేసి రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను వినియోగించకుండా మట్టితో తయారు చేసిన విగ్రహాలనే తెచ్చి పూజలు చేయాలి.

సత్వర పరిష్కారం కోసమే 'ఈ-లెర్నింగ్'

- శిక్షణ శిబిరం ప్రారంభించిన కలెక్టర్
- రేపు కూడా కొనసాగనున్న సదస్సు

జనగామ, ఆంధ్రజ్యోతి : జిల్లాలోని ఉన్నత స్థాయి అధికారులు ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించడమే లక్ష్యంగా జిల్లా స్థాయిలో ఈ-లెర్నింగ్ శిక్షణ శిబిరం ఏర్పాటు చేశామని కలెక్టర్ ఏ.శ్రీదేవసేన తెలిపారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ శాఖ అధికారులు, ఎంఈవోలకు రెండ్రోజుల పాటు ఈ-లెర్నింగ్‌పై నిర్వహించే శిక్షణ శిబిరాన్ని సోమవారం క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ-లెర్నింగ్ శిక్షణకు దేశంలోని ఆరు రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం ఎంపికచేసిందని, అందులో తెలంగాణ రాష్ట్రం కూడా ఉందని అన్నారు. జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి ఉమామహేశ్వర్ అధ్యక్షతన జరిగిన శిక్షణ శిబిరంలో అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. శిక్షణలో జిల్లాస్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ శాఖాధికారులు పాల్గొన్నారు. మంగళవారం మండల విద్యాధికారులతో పాటు హెచ్‌ఎంలకు శిక్షణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ డాక్టర్ సురేష్‌కుమార్, గౌతమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ శిబిరానికి హాజరైన జిల్లాస్థాయి అధికారులు

నిమజ్జన ఏర్పాట్లు పక్కాగా ఉండాలి: డీసీపీ

స్టేషన్‌ఘన్‌పూర్: మూడు రోజుల్లో ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల అనంతరం నిమజ్జనానికి ఏర్పాట్లు పక్కాగా ఉండాలని డీసీపీ తేజావత్ వెంకన్న పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు స్టేషన్ ఘన్‌పూర్ రిజర్వాయర్‌ను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా రిజర్వాయర్‌లో నీటి లోతును పరిగణలోకి తీసుకు ఏర్పాట్లు చేయాలన్నారు. రిజర్వాయర్ పరిసరాల్లో విద్యుత్ దీపాల ఏర్పాటు, జనరేటర్ సౌకర్యంతో పాటు పోలీసుల బందోబస్తుపై అధికారులకు తగిన సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఆయన వెంట స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ సంజీవరావు, ఎస్సై నరేందర్ ఉన్నారు.

లింగాలఘణపురం: జనగామ జిల్లా కేంద్రానికి చెందిన గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను చేపట్టేందుకు జనగామ డీసీపీ వెంకన్న సోమవారం నెల్లుట్ల, కుందారం చెరువులను పరిశీలించారు. జిల్లా కేంద్రంలో ప్రతిష్టించే విగ్రహాలను బట్టి నిమజ్జనోత్సవాల్లో చేపట్టాల్సిన బందోబస్తుపై అంచనా వేశారు. ఆయన వెంట ఏసీపీలు పద్మనాభరెడ్డి, సంజీవరావు, సీఐలు, ఎస్సైలు ఉన్నారు.



ఘన్‌పూర్ రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న డీసీపీ వెంకన్న

పనులు వేగవంతం చేయాలి

- రాష్ట్ర నీటి పారుదల ముఖ్య సలహాదారు పెంటారెడ్డి
- దేవాదుల పంప్‌హౌస్ సందర్శన

చిలుపూర్ : మండలంలోని రాజవరం గ్రామ సమీపంలో నిర్మిస్తున్న దేవాదుల పంప్‌హౌస్ నిర్మాణ పనులను తెలంగాణ రాష్ట్ర సాగు నీటి పారుదల ముఖ్య సలహాదారు పెంటారెడ్డి పరిశీలించారు. సోమవారం సంబంధిత దేవాదుల సీఈ బంగారయ్యతో కలిసి టన్నెల్, పంప్ హౌస్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాదుల ఫేజ్ 3, ప్యాకేజ్ 4లో భాగంగా గండిరామారం, బొమ్మకూరు, ధర్మసాగర్ రిజర్వాయర్‌లకు సంబంధించి ఇప్పటికే టన్నెల్, పంప్‌హౌస్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, రాబోవు సంవత్సరం జూలై నెలాఖరుకల్లా స్టేషన్ ఘన్‌పూర్ దేవాదుల రిజర్వాయర్‌కు సంబంధించి సొరంగమార్గంతో పాటు సర్జికూల్, పంప్ హౌస్‌ల నిర్మాణం, సబ్‌స్టేషన్ ఏర్పాటు తదితర కార్యక్రమాలు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు వేగవంతంగా సాగుతున్న పనులపై సంబంధిత కాంట్రాక్ట్ సంస్థ ఓఎన్‌సీ సిబ్బందిని అభినందించారు. ఆయనతో పాటు దేవాదుల ఎస్ఈ చిట్టీరావు, ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ రవీందర్, ట్రాన్స్‌కో డైరెక్టర్ సూర్యప్రకాశ్, జేఈలు సంతోష్, సుకన్య, రాజేశ్ తదితరులు ఉన్నారు.

గుడుంబా తయారీ ఆపేసినవారికి పునరావాసం

గొర్రెలు, పాడిగేదెల యూనిట్లు పంపిణీ చేసిన ఎక్సైజ్ శాఖ



లబ్ధిదారులకు పాడి గేదెల యూనిట్ పంపిణీ చేస్తున్న ఎక్సైజ్ ఎస్సై పద్మ

దేవరుప్పుల: మండలంలోని ధర్మాపురం పరిధి పడమటితండాలో గుడుంబా తయారీ, విక్రయాలు నిలిపి వేసిన ఇద్దరు గిరిజనులకు పునరావాసం కింద సోమవారం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, పాడిగేదెల యూనిట్లు పంపిణీ చేశారు. తండాకు చెందిన జాటోతు రవి, జాటోతు చంద్రభానులకు రూ. 2 లక్షల చొప్పున విలువ చేసే యూనిట్లను జీఈపీఆర్ఎస్ స్కీం కింద రుణంగా అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గుడుంబాను నిషేధించిన తరుణంలో గిరిజనులు తయారీ, విక్రయాలకు పాల్పడి కేసులపాలు కావొద్దన్నారు. తయారీ, విక్రయాలు మానుకుంటే ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందని, ఆర్థికంగా ఎదిగేందుకు ప్రత్యామ్నాయంగా ఇలాంటి యూనిట్లు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తండ్రి మందలించాడని కొడుకు ఆత్మహత్య



యాకయ్య(ఫైల్)

గుండాల: తండ్రి మందలించాడని కొడుకు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం మండలంలోని మరిపడగ గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన కొండబోయిన యాకయ్య(24) డిగ్రీ పూర్తిచేసి హైదరాబాద్‌లో ఉంటున్నాడు. బోనాల పండుగ ఉండడంతో ఈ నెల 19న మరిపడగకు వచ్చి గ్రామంలో దోస్తులతో తిరుగుతుండగా చెడుసోపతులు మంచివి కావని ఊరికి వచ్చినప్పుడు పద్ధతిగా ఉండాలని నేను ఆత్మహత్య చేసుకునే పరిస్థితి తీసుకురావద్దని తండ్రి సోమయ్య సోమవారం మందలించాడు. 'నీవు చనిపోయేది ఎందుకు నాన్నా నేనే చనిపోతాన'ని ఇంట్లో ఎవరూ లేని సమయంలో యాకయ్య పురుగుల మందు తాగి బయటకు వచ్చి కింద పడిపోయాడు. గమనించిన ఇరుగుపొరుగు వారు తల్లితండ్రులకు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రితకి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి...

రఘునాథపల్లి రూరల్ : హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారిపై గోవర్ధనగిరి శివారులో సోమవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై రంజిత్‌రావు కథనం ప్రకారం... స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని రాఘవాపూర్ గ్రామానికి చెందిన సింగపురం పోచయ్య(50) హైదరాబాద్‌లోని వినాయక నగర్‌లో కూలీ పని చేసుకుంటూ కుటుంబంతో జీవిస్తున్నాడు. కాగా, రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో వారి దగ్గరి బంధువు ఒకరు మృతి చెందగా ఆదివారం ఉదయం గోవర్ధనగిరికి వచ్చాడు. రాత్రి 10 గంటల వరకు అక్కడే ఉండి ఆ తరువాత స్వగ్రామమైన రాఘవపూర్ వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యాడు. వాహనాలు అతడి తలపై నుంచి వెళ్లడంతో తల భాగం ఛిద్రమైంది. సంఘటన స్థలంలో లభించిన సెల్‌ఫోన్ ఆధారంగా వారి బంధువులకు ఫోన్ చేసి అతడిని గుర్తించామన్నారు. అతడికి భార్య, నలుగురు కూతుళ్లు ఉన్నారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

చికిత్స పొందుతూ మరొకరు...

స్టేషన్‌ఘన్‌పూర్: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మస్న ఉపేందర్ (62) అనే వ్యక్తి చికిత్స పొందుతూ వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో సోమవారం తెల్లవారు జామున మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... స్టేషన్‌ఘన్‌పూర్ మండలం శివునిపల్లికి చెందిన ఉపేందర్ మేదరి చాటలు అమ్మేందుకు మండలంలోని విశ్వనాథపూర్‌కు వెళ్లాడు. చీకటి పడే వరకు చాటలు అమ్ముకుని తిరుగు ప్రయాణంలో నడుచుకుంటూ శివునిపల్లికి వస్తున్నాడు. ఈ క్రమంలో విశ్వనాథపూర్ ఊరు చివరలో ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఉపేందర్ తీవ్రంగా గాయపడగా ఆతన్ని 108 అంబులెన్స్ ద్వారా ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. అతడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుణాత్మక విద్య అమలు తీరు పరిశీలన



కేజీబీవీ ఉపాధ్యాయ సిబ్బందికి సూచనలు ఇస్తున్న జిల్లా కమిటీ సభ్యుడు రఘూజీ

కొడకండ్ల: మండలకేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో గుణాత్మక విద్య అమలవుతున్న తీరును బి.రఘూజీ నేతృత్వంలోని జిల్లా కమిటీ సోమవారం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని 1 నుంచి 9వ తరగతి చదివే విద్యార్థులందరికీ తెలుగు, ఇంగ్లీష్ రాయటం, చదవటం, గణితంలో కూడికలు, తీసివేతలు, గుణకార, భాగాహారాలు వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం 60 రోజులపాటు నిర్వహించే గుణాత్మక విద్య కార్యక్రమ లక్ష్యం అని తెలిపారు. ప్రతీ పది రోజులకు విద్యార్థుల సామర్థ్యాన్ని తెలుసుకోవటానికి పరీక్షలు నిర్వహించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలన్నారు. ఈ నెల 1 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభమైన ఈ కార్యక్రమం అమలవుతున్న తీరును తాము పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనటు ఇస్తున్నట్లు తెలిపారు. మండలకేంద్రంలోని కేజీబీవీలో, మండలంలోని రామవరం ప్రభుత్వోన్నత పాఠశాలల్లో పరిశీలించినట్లు చెప్పారు. ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి. ఫకీర్‌దాస్, ఎస్.శ్రీదేవి, జి.జనార్దన్, ఎంఈవో పి.నర్సయ్య, వీరేశలింగం, రాపోలు సుస్మిత, ఆయా పాఠశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు



గాయపడిన మల్లేశం

బచ్చన్నపేట: బచ్చన్నపేట, ఆలీంపూర్ గ్రామాల మధ్య గల ప్రధాన రహదారిలో కొడవటూరు కమాన్ సమీపంలో సోమవారం ద్విచక్రవాహనదారుడిని లారీ ఢీకొట్టడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోనెల మల్లేశం వ్యక్తిగత పనుల నిమిత్తం బచ్చన్నపేటకు వస్తుండగా, జనగామ వైపు నుంచి సిద్దిపేట వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టింది. దీంతో మల్లేశం తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆరునెలల కాలంలో ఈ ప్రాంతంలోనే ఎనిమిది మంది మృత్యువాత పడగా, పదుల సంఖ్యలో గాయపడ్డారు. కాగా, ఇటీవల ఆర్‌అండ్‌బీ అధికారులు రోడ్డు పక్కన చెట్లు తొలగించి చేతులు దులుపుకోవటంతో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని స్థానికులు చెబుతున్నారు.

రేషన్ షాపులపై విజిలెన్స్ దాడులు



మల్కాపూర్ డీలర్ వద్ద స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం

చిలుపూర్ : మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న రేషన్ షాపులపై విజిలెన్స్ అధికారులు విస్తృత దాడులు నిర్వహించారు. సోమవారం విజిలెన్స్ సీఐ అమృతరెడ్డి ఆధ్వర్యంలోని అధికారులు మండలంలోని మల్కాపూర్, చిలుపూర్, నష్కల్ తదితర గ్రామాల్లో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాపూర్ గ్రామంలోని షాపు నెంబర్ (5) డీలర్ దాసు దాసు కవిత వద్ద 3 క్వింటాళ్ల 11 కిలోల అక్రమ రేషన్ బియ్యాన్ని గుర్తించామని, మిగతా గ్రామాల్లోని షాపుల్లో మరో 8 క్వింటాళ్ళ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని 6ఎ సెక్షన్ క్రింద కేసు నమోదు చేశామన్నారు. రేషన్ డీలర్లు తమ దగ్గర ఉన్న సరుకు రిజిష్టర్‌లో వివరాలు పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. ఎంతటివారైనా అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. ఆయనతో పాటు ఎస్సై రమేష్, సివిల్ సప్లైస్ డీటీలు సమ్మక్క, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు ఇవ్వాలి

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం

జనగామ రూరల్ : గ్రామ పంచాయితీలల్లో చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న సిబ్బందికి కనీస వేతనాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో గ్రామ పంచాయతీ సిబ్బంది కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చెల్లోజు మల్లాచారి, చాడ లక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్రంలోని 8,695 గ్రామ పంచాయతీల్లో తాత్కాలిక వేతనంపై బిల్ కలెక్టర్లు, కారోబార్లు, పారిశుధ్య సిబ్బంది, స్వీపర్లు, కామాటీలు, ఎలక్ట్రీషియన్లు, పంప్ ఆపరేటర్లు, అటెండర్లు ఏళ్ల తరబడి పనిచేస్తున్నారని, పెరిగిన ధరలకు వచ్చే వేతనం ఏమూలకు సరిపోవడంలేదని, దీంతో అర్ధాకలితో కుటుంబాలను నెట్టుకొస్తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. 1982 నుంచి ఇప్పటి వరకు పంచాయతీల్లో పనిచేస్తున్న వారిలో నూటికి 90 శాతం మంది దళిత, బలహీన వర్గాలకు చెందినవారే ఉన్నారన్నారు. ప్రభుత్వం వీరి శ్రమను గుర్తించి కనీస వేతనం రూ. 15000, ఇతర సిబ్బందికి రూ.10,500 ఇవ్వాలని కోరారు. అర్హులైన కారోబార్, బిల్ కలెక్టర్లను రెగ్యులర్ చేసి ఖాళీగా ఉన్న పంచాయతీ కార్యదర్శి పోస్టులలో గ్రేడ్-2 పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సీనియారిటీ ప్రకారం సిబ్బందిని క్రమబద్ధీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీదని బాలనర్సయ్య, సన్నీరు మధుసూదన్, ఆనందం, రాంనర్సింహులు, శ్రీశైలం, ఎస్‌కె. పాషా, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వైద్య శిబిరం

చిలుపూర్ : మండల కేంద్రంలోని దళిత కాలనీలో విషజ్వరాలతో బాధపడుతున్న వారికి ఎప్పటికప్పుడు వైద్య సౌకర్యాన్నందిస్తున్నామని హెల్త్ అసిస్టెంట్ పద్మజ అన్నారు. సోమవారం ఆమె ఎస్సీ కాలనీలో ఐదు రోజులుగా విషజ్వరాలతో బాధపడుతున్న 20 మందికి తగు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి అన్నప్రసన్న కుమారి, మండల వైద్యాధికారి డాక్టర్ చందు ఆదేశాల మేరకు నిరంతరం ప్రత్యేక క్యాంపు నిర్వహించి పర్యవేక్షిస్తున్నామన్నారు. విషజ్వరాలు తగ్గుముఖం పట్టాయని, పరిస్థితి అదుపులోనే ఉందన్నారు. వైద్యశిబిరంలో ఏఎన్ఎం రజాల్‌బీ, ఆరోగ్య విస్తరణ అధికారి రాంకిషన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

'గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్సకే పరిమితం కావాలి'

జనగామ, ఆంధ్రజ్యోతి : జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఆర్ఎంపీలు, పీఎంపీలు, గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్సలు మాత్రమే నిర్వహించాలని తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీల సంఘం జనగామ పట్టణ కార్యదర్శి పిట్టల విశ్వనాథం అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంత మంది గ్రామీణ వైద్యులు నిబంధనలను ఉల్లంఘించి వైద్యం చేస్తున్నారని, అలాంటి వారికి సంఘం సభ్యత్వాన్ని రద్దు చేయడంతో పాటు అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఇటీవల జిల్లాకేంద్రంలో జరుగుతున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఆస్పత్రి నిర్వాహకులు ఆర్ఎంపీ వైద్యులుగా చలామని అవుతున్నారని, అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాస్, కోశాధికారి మంతెన రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంగ రామకృష్ణ, జనగామ పట్టణ అధ్యక్షుడు చిదురాల రాజు, వివిధ మండలాల అధ్యక్షులు కాసర్ల సుధీర్, మేకపోతుల వెంకటేశ్వర్లు, వైద్యం ప్రభాకర్, పూర్ణచందర్, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్



రఘునాథపల్లి: మండల ఆటోయూనియన్ అధ్యక్షుడిగా మండలకేంద్రానికి చెందిన అడ్డూరి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలో 462 మంది ఆటోడ్రైవర్లు ఉన్నారని, ఫైనాన్స్ తీసుకుని ఆటోలు కొనుగోలు చేసి ఎంతోమంది నిరుద్యోగులు ఉపాధి పొందడానికి నానాఇబ్బందులు పడుతున్నారన్నారు. అర్హులైన ఆటోడ్రైవర్లకు 90 శాతం సబ్సిడీతో ఆటోలు అందించి వారి కుటుంబాలను ఆదుకోవడానికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ఆటోడ్రైవర్లకు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి అంకితభావంతో కృషి చేస్తానన్నారు.

ఇంటర్వ్యూ..

గ్రామంలో 100 శాతం పన్నులు వసూలు చేశాం



నూకల కృష్ణమూర్తి,
ఎంపీటీసీ, అంక్షాపూర్

ప్ర: అంక్షాపూర్ గ్రామపంచాయతీలో పన్నుల వసూలు ఎంతవరకు చేశారు?

జ: నేను ఎంపీటీసీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత గ్రామంలో 100శాతం పన్నులు వసూలు చేశాం.

ప్ర: గ్రామాల్లో మరుగు దొడ్ల నిర్మాణం 100 శాతం పూర్తి చేశారా?

జ: ఇప్పటివరకు 50 శాతం మాత్రమే ఐఎచ్ఎల్ స్కీంలో మరుగుదొడ్లు నిర్మించాం. ఎస్‌బీఎం కింద మరుగుదొడ్లు మంజూరు కాలేదు. అవి మంజూరయితే 100శాతం మరుగుదొడ్లు నిర్మిస్తాం.

ప్ర: గ్రామంలో తాగునీటి ఎద్దడి ఉందా?

జ: గ్రామంలో లేదు. కానీ నీటి సమస్య తండాల్లో మాత్రం తీవ్రంగా ఉంది.

- తరిగొప్పుల

హామీల అమలులో కేంద్రం విఫలం

ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం

పలు చోట్ల ధర్నాలు నిర్వహించిన సీపీఎం



బచ్చన్నపేటలో కేంద్రం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కార్యకర్తలు

జనగామ రూరల్: కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మోకు కనకారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్రం ఇచ్చిన హామీలు తక్షణం అమలుచేయాలి డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి కనకారెడ్డి మాట్లాడారు. ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోదీ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. పెద్దనోట్ల రద్దుతో నల్లధనం బయటపడుతుందని చెప్పి ప్రజలను తీవ్రఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. ధర్నాలో సీపీఎం మండలకార్యదర్శి పొత్కనూరి ఉపేందర్, సత్యనారాయణ, అహల్య, లక్ష్మీనర్సింహారెడ్డి, సికిందర్, ఎల్లయ్య, భిక్షపతి, మల్లయ్య, నర్సింహా, చందు, ఆనందం, శ్రీనివాసరెడ్డి, మల్లేశ్, రామస్వామి, భూక్యా నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: ఎన్నికల హామీలను అమలుచేయటంలో కేంద్రప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతుందని నిరసిస్తూ మండలకేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండలకార్యదర్శి బాపురెడ్డి మాట్లాడుతూ బీజేపీఅధికారంలోకి వస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామంటూ, మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుపరుస్తామని, పంటలకు గిట్టుబాటుధర కల్పిస్తామని, విదేశాల్లో దాచిన నల్లధనాన్ని వెలికితీస్తామంటూ హామీలు గుప్పించి అమలు చేయటంలో విఫలమైందని విమర్శించారు. కార్యక్రమంలో అశోక్, రవీందర్‌రెడ్డి, మహబూబ్, కిష్టయ్య, చంద్రయ్య, రవీందర్‌రెడ్డి, లచ్చిరెడ్డి, రామచంద్రం, రాములు, రాము, రాజు తదితరులున్నారు. అనంతరం పార్టీ గ్రామకార్యదర్శుల సమావేశం పార్టీ కార్యాలయంలో జరిగింది.

పాలకుర్తిలో..

పాలకుర్తి: బీజేపీ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సీపీఎం మండలకమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ జిల్లాకార్యదర్శి వర్గసభ్యుడు ఏదునూరి వెంకట్రాజం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు అవలంబిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రప్రభుత్వ పెద్దలు రాష్ట్రానికి ఇప్పటి వరకు చేసింది శూన్యమన్నారు. అనంతరం డీటీ గణేష్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సోమసత్యం, చిట్యాల సోమన్న, కొంరయ్య, ఇంద్రారెడ్డి, నాగయ్య, వెంకటమ్మ, ఎల్లగౌడ్ తదితరులున్నారు.

జఫర్‌గడ్‌లో..

జఫర్‌గడ్: కేంద్ర ప్రభుత్వం 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీపీఎం జిల్లాకమిటీ సభ్యుడు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయాలని డిమాండ్‌తో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం కోసం కేంద్ర, రాష్ట్రం ఇచ్చిన హామీలు నేటికీ నెరవేర్చలేదన్నారు. కార్యక్రమంలో మండలకార్యదర్శి రాపర్తి సోమయ్య, కాట సుధాకర్, ఎమ్డీ పాషా, ఎమ్డీ అలీం, భిక్షపతి, సాయిలు, శ్రీనివాస్, సురేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టూరిజం గెస్ట్‌హౌస్ నిర్మాణానికి స్థల పరిశీలన

బచ్చన్నపేట: ప్రముఖ శైవక్షేత్రమైన కొడవటూరు సిద్ధేశ్వరాలయం పరిసరాల్లో నిర్మించే టూరిజం గెస్ట్‌హౌస్‌కు సోమవారం స్థలపరిశీలన జరిపారు. టూరిజం డైరెక్టర్ గోపాల్‌రావు, ఆర్అండ్‌బీ డీఈఈ శంకరయ్య, సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డిలు ఇటీవల రెవెన్యూ అధికారులు అప్పగించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ. 50 లక్షలతో గెస్ట్‌హౌజ్ నిర్మాణం చేపట్టాలని టూరిజం శాఖ నిర్ణయించిందని, త్వరలోనే ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభమవుతాయన్నారు.

'భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'

రఘునాథపల్లి: భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేయాలని భవన నిర్మాణ రంగ కార్మికసంఘం మండలాధ్యక్షుడు రాసమల్ల కొంరయ్య అన్నారు. మండలకేంద్రంలోని అంబేద్కర్‌భవన్‌లో జరిగిన సంఘం సమావేశంలో కొంరయ్య మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు నెలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుడి కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. 23న హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో జరిగే సంఘం 14వ రాష్ట్ర మహాసభకు భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో అబ్రహం, రాజు, గుండ ఎల్లయ్య, శ్రీనివాస్, కడారి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

చేనేత మహిళా కార్మికులకు సన్మానం



మహిళ కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం

బచ్చన్నపేట: బచ్చన్నపేటకు చెందిన చేనేత మహిళ కార్మికులు ముగ్గురిని పద్మశాలి సంఘం పట్టణశాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పద్మశాలిభవన్‌లో సన్మానించారు. కార్యక్రమానికి సంఘం జిల్లా నాయకులు వేముల బాల్‌రాజు, గుర్రపు బాల్‌రాజు హాజరై చేనేత రంగానికి మరింత చేయూతనందించాలని ప్రభుత్వాన్ని కోరారు. చేనేతవృత్తిలో పురుషులతో సమానంగా మహిళలు పనిచేస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. చేనేత కార్మికులపై ఉన్న బకాయిలు రద్దు చేయాలన్నారు. జాతీయ చేనేత దినోత్సవాలను పురస్కరించుకుని మహిళ కార్మికులైన శకుంతల, మణెమ్మ, అంబవ్వలను సన్మానించామన్నారు. కార్యక్రమంలో మచ్చ నరేందర్, రాములు, కృష్ణమూర్తి, శ్రీహరి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

'ఏకాగ్రతతో విజయం సాధ్యం'

లింగాలఘణపురం: ఏకాగ్రతతోనే విజయం సాధ్యమని వ్యక్తిత్వవికాస నిపుణులు శ్రీనివాస్, శివకుమార్ సూచించారు. సోమవారం మండలంలోని నవాబుపేట జడ్పీఉన్నత పాఠశాలలో విస్‌డమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణతరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానివైపే పయనించినప్పుడు విజయతీరాలను చేరుకోవడం ఖాయమన్నారు. ప్రతీ విద్యార్థి ఉన్నతభావాలతో కూడిన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలన్నారు. అయితే లక్ష్యసాధన దిశలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఏకాగ్రతతో వాటిని అలవోకగా ఛేధించవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బండలగట్టులో భక్తుల ప్రత్యేకపూజలు

చిలుపూర్: మండలంలోని ఫత్తేపూర్ బండలగట్టు శివలింగేశ్వరస్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. శ్రావణసోమవారం సందర్భంగా శివభక్తులతో పాటు హనుమాన్ మాలధారణ స్వాములు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయపూజారి వేల్పుల గట్టయ్య భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ సోమవారం శివలింగేశ్వరాలయంపై శివన్నామస్మరణతో దేవాలయం ప్రజ్వరిల్లుతోందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులందుకోవడం శుభసూచకమన్నారు. కార్యక్రమంలో హనుమాన్ భక్తులు చెవుల యాదగిరి, గట్టయ్య, రమేష్, రాజ్‌కుమార్ , సాయి తదితరులు పాల్గొన్నారు.

'మరుగుదొడ్డి లేని ఇంటికి ప్రభుత్వ పథకాలు నిలిపేస్తాం'

బచ్చన్నపేట: గ్రామంలో మరుగుదొడ్డి లేని ఇల్లు ఉండకూడదని మండలంలోని కొడవటూరు గ్రామ సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి సూచించారు. సోమవారం గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఆరు కుటుంబాలకు చెందిన వారు మరుగుదొడ్డి నిర్మాణంకు సంబంధించిన పనులు ప్రారంభించలేదని, కొన్ని నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఈ నెలాఖరులోగా పనులు పూర్తి చేయకపోతే ప్రభుత్వం ఆయా కుటుంబాలకు అందుతున్న పెన్షన్‌తో సహా అన్ని సంక్షేమ పథకాలను నిలిపివేస్తున్నామన్నారు. బహిర్భూమికి ఆరు బయటకు వెళితే రూ. 500 జరిమానా విధిస్తున్నట్లు వివరించారు. ఆర్థిక స్థోమత లేని వారికి వీవో సంఘాల నుంచి రుణం అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. సమావేశంలో కారోబార్ కనకయ్య, ఎఫ్ఏ అశోక్, గంగం వాణి, అంగన్‌వాడీలు పరమేశ్వరి, ప్రేమలక్ష్మి తదితరులున్నారు.

ప్రజానాట్యమండలి మండల కమిటీ ఎన్నిక

రఘునాథపల్లి: ప్రజానాట్యమండలి మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పొదల దేవేందర్, ఉపాధ్యక్షురాలిగా మారపాక నవ్య, ప్రధాన కార్యదర్శిగా అమనగంటి శంకర్, సహాయకార్యదర్శిగా కడారి రాములు, కోశాధికారిగా సాయిశివ, కమిటీ సభ్యులుగా పద్మ, రాజవ్వ, నర్సవ్వ, ప్రశాంతి, మల్లమ్మ, దావిద్, ఉమ, శ్రీకాంత్ ఎన్నికయ్యారు.

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

తరిగొప్పుల: తరిగొప్పుల గ్రామాభివృద్ధి సంస్థ కన్వీనర్ జంగ వీరయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి వినాయకుల విగ్రహాలను పంపిణీ చేశారు. మండలకేంద్రానికి చెందిన ప్రముఖ పర్యావరణ ప్రేమికుడు మేర్గోజు సురేష్ తయారు చేసిన మట్టి విగ్రహాలను సోమవారం టీజీడీవో ఆధ్వర్యంలో కొనుగోలుచేసి స్థానిక వల్లభీ జూనియర్ కళాశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం వీరయ్య మాట్లాడుతూ ప్రతీఒక్కరు పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా మట్టి విగ్రహాలను మాత్రమే కొనుగోలు చేసి పర్యావరణ పరిరక్షణలో బాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మనికంఠ, రాకేష్, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న టీజీడీవో సభ్యులు

'రేపు జనగామలో మట్టి గణపతుల తయారీపై శిక్షణ'

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: జిల్లాలోని అన్ని పాఠశాలలయాజమాన్యాలకు జనగామ ధర్మకంచ హైస్కూల్‌లో 23న ఉదయం 9.30 గంటలకు మట్టిగణపతి విగ్రహాల తయారీపై శిక్షణా కార్యక్రమం ఉంటుందని ఎన్‌జీసీ జిల్లా కోఆర్డినేటర్ గౌసియాబేగం తెలిపారు. సోమవారం ఘన్‌పూర్‌లో ఆమె మాట్లాడుతూ డీఈవో ఆదేశం మేరకు ఒక్కో స్కూల్ నుంచి ఒక టీచర్‌ను శిక్షణకు హెచ్‌ఎంలు, ఎంఈవోలు పంపించాలన్నారు. కార్యక్రమానికి కలెక్టర్ శ్రీదేవసేన ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. తెలంగాణ ఎన్‌జీసీ, కాలుష్యనియంత్రణమండలి ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు.

ఇంటర్వ్యూ..
అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి



బూరు నరేందర్, సర్పంచ్, కొత్తపల్లి

ప్ర: సర్పంచ్‌గా ఎన్నికై చేపట్టిన అభివృద్ధి పనులేవి?

జ: ఈజీఎస్‌లో రెండు పర్యాయాలు వచ్చిన రూ. 11 లక్షలతో సీసీ రోడ్డు, రూ. 1 లక్షతో గ్రామ చావడిలో ఎల్‌ఈడీ హైమాస్ లైట్ల ఏర్పాటు. రూ. 2 లక్షలతో సైడ్ కాల్వ నిర్మాణం, నీటి సరఫరా కోసం రెండు బోర్లు, శ్మశానవాటికలో మరో బోరు వేయించా.

ప్ర: ఇంకా ఏయే సమస్యలున్నాయి?

జ: ప్రధానంగా గ్రామంలోని దాదాపు అన్ని వీధుల్లో సీసీరోడ్లు వేయాల్సివుంది.

ప్ర: గ్రామ సమస్యలను ఏ విధంగా పరిష్కరిస్తారు?

జ: మాది చిన్న గ్రామపంచాయతీ. నిధులు ఎక్కువగా లేనప్పటికీ ఎమ్మెల్యే, ఉపముఖ్యమంత్రి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తా.

- స్టేషన్‌ఘన్‌పూర్

సౌకర్యాలు లేని సంత సాగేదెలా..

- సమస్యల వలయంలో కొడకండ్ల అంగడి
- కనీస వసతులు లేక ఇబ్బందుల్లో ప్రజలు, వ్యాపారులు
- పట్టించుకోని పాలకులు, అధికారులు



వర్షంలోనే నిర్వహిస్తున్న అంగడి

కొడకండ్ల: మండలకేంద్రంలో ప్రతీ గురువారం నిర్వహించే అంగడి చిరుచినుకు పడితే ప్రజలు ఆగమాగం అవుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చే చిరు వ్యాపారులు కూరగాయలు, ఆకుకూరలు, కిరాణా, బట్టలు, చిన్న స్టీలు సామాను, పండ్లు, తినుబండారాలు మొదలైన సరుకులు తీసుకొచ్చి అంగట్లో అమ్ముకుని పొట్టపోసుకుంటున్నారు. పేద, మధ్యతరగతి వారికి ఈ అంగడి గ్రామీణమాల్‌గా పలు గ్రామాల ప్రజలకు ఉపయోగపడుతుంది. కానీ అంగడిలో అన్ని దుకాణాలకు పైకప్పు లేకపోవటంతో వ్యాపారులు ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ నానా అవస్థలు పడుతూ తమ చిరువ్యాపారాలను కొనసాగిస్తున్నారు. కొద్దిపాటి చిరు జల్లులకే అంగడి అస్తవ్యస్తంగా మారుతోంది. వర్షం పడుతుందన్న ముందు చూపుతో గొడుగులు తెచ్చుకున్న వ్యాపారస్థులు కొంతమేరకు వారి సరుకులకు రక్షణ కల్పించుకోగల్గుతున్నారు. గొడుగులు తెచ్చుకోని వారు మాత్రం ఏం చేయలేక వానకు తడుస్తున్నారు. అంగడిలో పైకప్పు ఉన్న దుకాణాలు 20 ఉంటే ఆరు బయట కనీసం 80 దుకాణాలు ఉంటాయి. దుకాణాలకు పైకప్పులేకపోవడంతో సరుకులు త్వరగా పాడవుతున్నాయని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామపంచాయతీ ప్రతీ సంవత్సరం వేలం పాట ద్వారా అంగడిస్థలానికి కాంట్రాక్టు అప్పగిస్తుంది. పైకప్పు ఉన్నా, లేకున్నా ప్రతీ దుకాణానికి వారానికి రూ.30లు వసూలు చేస్తున్నారు. ప్రతీ సంవత్సరం లక్షల్లో ఆదాయం వస్తున్నా గ్రామపంచాయితీ మాత్రం సదుపాయాలు కల్పించడంలో ఎలాంటి ఆసక్తి చూపడంలేదు. ఇప్పటికైనా పాలకులు వ్యాపారుల కష్టం గమనించి తగిన సౌకర్యాలు కల్పించాలని వ్యాపారస్థులు, ప్రజలు కోరుతున్నారు.

కూరగాయల మార్కెట్‌లో సౌకర్యాలు కల్పించాలి: భూక్యా శ్రీను, కడగుట్ట తండా



కనీసం మార్కెట్లో నిలువ నీడ లేక చిరు వ్యాపారులు, ప్రజలు కష్టపడుతున్నారు. అమ్ముకోవటానికి తీసుకొచ్చిన సరుకులు ఎండకు, వర్షానికి పాడవుతున్నాయి. సౌకర్యాలు సరిగ్గా లేక వ్యాపారులు తక్కువ రేటుకే అమ్ముకుని నష్టపోతున్నారు. గ్రామపంచాయతీ పాలకులు, అధికారులు వెంటనే కనీసం రేకుల షెడ్డులైనా సరిపోను వేయాలి.

విద్యార్థులు సన్మార్గంలో పయనించాలి: ఎస్సై



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎస్సై రాజన్‌బాబు

జఫర్‌గడ్: విద్యార్థి దశను సన్మార్గంలో మలుచుకోవాలని ఎస్సై ఎస్.రాజన్‌బాబు సూచించారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సోదర భావంతో మెలగాలన్నారు. ఈ దశను విద్యార్థులు ఏ మార్గంలో మలుచుకుంటే అదే మార్గంలో జీవితం సాగుతుందన్నారు. చెడు అలవాట్లు, చెడు మార్గాలు ఎంచుకుంటే జీవితం నాశనమవుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంతిరుపతిరెడ్డి, గణేష్‌రెడ్డి, నాగయ్య ,పద్మ, డీపీసీరావు, జయప్రసూన, దుర్గ, దిలీప్‌కుమార్, సుష్మిత, పద్మ, సోమయ్య పాల్గొన్నారు.

'మాజీ మంత్రి సమ్మయ్య మృతి తీరని లోటు'

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: మాజీ మంత్రి, ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడు బొచ్చు సమ్మయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బి. ఆరోగ్యం అన్నారు. సోమవారం రాత్రి ఆయన మాట్లాడుతు రెండుసార్లు పరకాల నుంచి ఎమ్మెల్యే గెలిచిన ఆయన ఎమ్మెల్యేగా, మంత్రిగా చేసిన సేవలు మరవలేనివన్నారు. ఆయనతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యదర్శి బోనగిరి రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బేతి జయపాల్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కట్టయ్య, జి.ఎల్లయ్య, బి.బాలరాజు, స్వాతి, సతీష్, మల్లేషం తదితరులు సంతాపం తెలిపారు.

'సత్వర పరిష్కారానికి వేదిక విద్యుత్ గ్రీవెన్స్ సెల్'

లింగాలఘణపురం: విద్యుత్ వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కార వేదికగా గ్రీవెన్స్‌సెల్ ఉపకరిస్తుందని సీజీఆర్‌ఎఫ్ ఛైర్మన్ కృష్ణయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో లింగాలఘణపురం, జనగామ, రఘునాథపల్లి మండలాల పరిధికి చెందిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార కోసం గ్రీవెన్స్‌సెల్ ఏర్పాటు చేయగా 10 మంది దరఖాస్తు చేసుకోగా ఒక దరఖాస్తుకు చెందిన సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించారు. కార్యక్రమంలో సీజీఆర్‌ఎఫ్ టెక్నికల్ మెంబర్ ఈశ్వరయ్య, ఫైనాన్స్ మెంబర్ చరణ్‌దాస్, ఇండిపెండెంట్ మెంబర్ ఆనందరావు, జనగామ డీఈ రాంబాబు, ఏఏవో గోపాల్‌రెడ్డి, ఇన్‌చార్జి ఏడీఈ కనకయ్య, లింగాలఘణపురం, పడమటి కేశ్వాపూర్, నెల్లుట్ల, ఖిలాషాపూర్, రఘునాథపల్లి ఏఈలు ఆర్ మధు, నాగేందర్, నర్సింహ్మారెడ్డి, నటరాజ్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

'అర్హులకు భూపంపిణీ చేస్తాం'

స్టేషన్‌ఘన్‌పూర్: గ్రామసభలో ఎంపిక చేసిన అర్హులైన నిరుపేద లబ్దిదారులకు భూపంపిణీ చేస్తామని తహసీల్దార్ జి.సదానందం అన్నారు. మండలంలోని పాంనూర్ గ్రామంలో ప్రభుత్వం కొనుగోలు చేసే 30 ఎకరాలను భూమి లేని నిరుపేదలకు పంపిణీ చేసేందుకు సోమవారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ బత్తిని సుకృత అధ్యక్షతన జరిగిన గ్రామసభలో తహసీల్దార్ మాట్లాడుతూ భూ పంపిణీ కోసం వచ్చిన దరఖాస్తులను ఈ సభలో విచారించి ఎలాంటి అభ్యంతరాలు లేని లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. గ్రామంలో చాలామందికి ఒక్క ఎకరం చొప్పున ఇస్తే అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఇందుకు తహసీల్దార్ బదులిస్తూ ప్రభుత్వ నిబంధనల మేరకు భూ పంపిణీ జరుగుతుందన్నారు. గ్రామసభలో ఎంపీటీసీ శైలజ, సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, వీఆర్వో సంతోష్ తదితరులున్నారు.

'ఓపెన్ ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి'

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఓపెన్ ఇంటర్‌కేంద్రంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోదండపాణి తెలిపారు. బైపీసీ, ఎంపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ కోర్సులు చదవాలనుకునే వారు సెప్టెంబర్ 3లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలస్యరుసుంతో 14 వరకు ప్రవేశం పొందవచ్చన్నారు. వివరాలకు కో ఆర్డినేటర్ ప్రేమ్‌కుమార్ సెల్ నంబర్9849473737లో సంప్రదించాలన్నారు.

'గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి'



చిన్నపెండ్యాలలో మాట్లాడుతున్న ఎస్సై కరుణాకర్

చిలుపూర్: ఈ నెల 25 నుంచి ప్రారంభం కానున్న గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు కానున్న గణేశ్ మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని చిలుపూర్ ఎస్సై ఎం. కరుణాకర్ అన్నారు. సోమవారం మండలంలోని చిన్నపెండ్యాల, వంగాలపల్లి, రాజవరం, మల్కాపూర్, కొండాపూర్, లింగంపల్లి, పల్లగుట్ట తదితర గ్రామాల్లో ఉన్న ఉత్సవ కమిటీ సభ్యులచే ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు భూక్య సుధాకర్, తాళ్ళపల్లి సమ్మయ్య, బత్తుల వినోద, బుచ్చిరాములు, స్టేషన్ ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ భూక్య రమేష్, ట్రాన్స్ కో ఏఈ షైదయ్య, పోలేపల్లి రంజిత్‌రెడ్డి, చిర్ర నాగరాజు తదితరులున్నారు.

గుండాల: గణేశ్ నవరాత్రోత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్సై పురేందర్‌భట్ అన్నారు. పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మండడి రామకృష్ణారెడ్డి, బబ్బూరి సుధాకర్, మరాఠి వీరప్ప, మద్దుల బాల్‌రెడ్డి, సర్పంచ్‌లు ఎం.సునిత, బొంగు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

పాలకుర్తి: మండలకేంద్రంలో మృతి చెందిన బి.చంద్రయ్య, కె.సోమయ్య కుటుంబసభ్యులను సోమవారం ఎమ్మెల్యే దయాకర్‌రావు పరామర్శించారు. ఆయన వెంట నల్లనాగిరెడ్డి, దీపక్,రాంబాబు, యాకాంతరావు, నాగన్న, రమేష్, పుల్లయ్య, సుధాకర్, ఎల్లేంద్ర తదితరులున్నారు.

దేవరుప్పుల: మండలంలోని గొల్లపల్లికి చెందిన జక్కిరేణుక మృతిచెందగా ఆమె కుటుంబసభ్యులను ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించి ఆర్థికసాయాన్ని అందించారు. ఆయనవెంట మల్లేశం, సర్పంచ్ నర్సింహారెడ్డి, పరుశరాం, సోమయ్య తదితరులున్నారు.

'ఖాళీ సీట్లకు దరఖాస్తు చేసుకోవాలి'

జనగామ ఎడ్యుకేషన్: జిల్లాకేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో ఉన్న ఖాళీసీట్లకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల స్పెషల్‌ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపారు. యూఆర్ఎస్ బాలుర పాఠశాలలోని 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకు చదువుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని, దీన్ని పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

పాలకుర్తి: వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుషుల్లో రోజు రోజుకు మానవత్వం మంటగలుస్తుందన్నారు. వృద్ధులను అక్కున చేర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాజిరెడ్డి, శ్రీనివాస్, ప్రకాష్, ధనుంజయ, శ్రీనివాస్ తదితరులున్నారు.

'జంగా' పరామర్శ

పాలకుర్తి: గూడూరుకు చెందిన పట్నూరి వజ్రమ్మ సోమవారం మృతిచెందగా కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జంగారాఘవరెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు. ఆయన వెంట మల్లారెడ్డి, అశోక్, సత్యనారాయణ, విజయ్‌కుమార్, ఎంపీటీసీ దేవేందర్, ఉపసర్పంచ మహేందర్ తదితరులున్నారు.



ఎమ్మెల్యేకు వినతి

గుండాల: మండలంలోని తుర్కలషాపురం మధిర వంగాలను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటుచేయాలని కోరుతూ సోమవారం తుర్కలషాపురం గ్రామం నుంచి అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునితకు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లేశ్, అబ్బులు, సోమిరెడ్డి, బాలనర్సయ్య, వీరయ్య, నర్సింహారెడ్డి ఉన్నారు.

నేడు దత్తాత్రేయ ఆలయంలో శతరుద్రాభిషేకం

బచ్చన్నపేట: మండలంలోని కొడవటూరు దత్తాత్రేయ ఆలయంలో మంగళవారం శతరుద్రాభిషేకం నిర్వహిస్తున్నట్టు ఆలయపూజారి శుక్ల ముకేశ్‌శర్మ తెలిపారు. హైదరాబాద్‌తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన బ్రాహ్మణులు ఈ అభిషేకంలో పాల్గొంటారన్నారు.

సిల్టు తొలగింపు

జనగామ టౌన్: జనగామ మునిసిపాలిటీలో ఐదేళ్లుగా సిల్టు(పూడిక) తీయని భారీ బాక్స్‌టైప్ మురికి కాలువలలో ఎట్టకేలకు సోమవారం సీల్టు తీసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సానిటరీ ఇన్‌స్పెక్టర్ తాటి భిక్షపతి ఆధ్వర్యంలో కార్మికులు ప్రొక్లెనర్ల సహాయంతో సిల్టు తీసే పనులు ప్రారంభించారు.

'చిన్నారుల ఆరోగ్య రక్షణ సామాజిక బాధ్యత'



జనగామ 'ఎవర్‌గ్రీన్' విద్యార్థులకు వ్యాక్సిన్ ఇస్తున్న డాక్టర్లు

జనగామ టౌన్: చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ సామాజిక బాధ్యతగా భావించాలని ఎవర్‌గ్రీన్(వడ్లకొండ) పాఠశాల చైర్మన్ ఎర్రమల్ల అవినాష్‌బాబు అన్నారు. పాఠశాలలో సోమవారం కోమల్ల పీహెచ్‌సీ డాక్టర్ సుధీర్‌రెడ్డి పర్యవేక్షణలో విద్యార్థులకు మీజిల్స్ రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

రఘునాథపల్లి రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో మీజిల్స్, రుబెల్లా టీకాలను వేశారు. వచ్చే నెల 25 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని మండల వైద్యాధికారి గీతాలక్ష్మి తెలిపారు.

దేవరుప్పుల: 9నెలల నుంచి 15సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని మండల వైద్యాధికారి డాక్టర్ సుధీర్‌రెడ్డి అన్నారు. ఆయనవెంట సీహెచ్‌వో వెంకటస్వామి, రమేష్, ఏఎన్ఎం ఇంద్రాణి పాల్గొన్నారు.

కొడకండ్ల: మండలకేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకుమీజిల్స్. రుబెల్లా వ్యాక్సినేషన్ చేసినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ రవిరాథోడ్ తెలిపారు. కార్యక్రమంలో దయాకర్, రాజేందర్ తదితరులున్నారు.


స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: ఘన్‌పూర్, నమిలిగొండ పాఠశాలల్లో మీజిల్స్, రుబెల్లా టీకాలు వేసినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కరుణాకర్ తెలిపారు. కార్యక్రమాల్లో హెచ్ఎంలు యాకూబ్ పాష, శ్రీకాంత్, స్వప్న, రమేశ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అనుకూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.




మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికేషన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు చేతికి అందుతాయి.




సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్ననలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దుబాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.



మీనరాశి:(ఫిబ్రవరి19 మార్చి20): భాగస్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పాత పెన్షన్ విధానం సాధించి తీరుదాం

● సామూహిక సెలవులో ప్రతీ ఒక్కరు పాల్గొనాలి ● ముఖ్యమంత్రి చేతుల్లో సీపీఎస్ ఉద్యోగుల భవితవ్యం ● టీఎస్‌సీపీఎస్‌ఈఏ రాష్ట్ర అధ్యక్షుడు సితప్రజ్ఞ




సమావేశంలో మాట్లాడుతున్న టీఎస్‌సీపీఎస్‌ఈఏ రాష్ట్ర అధ్యక్షుడు సితప్రజ్ఞ, సామూహిక సెలవు పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

కలెక్టరేట్(వరంగల్ అర్బన్) : ప్రభుత్వ ఉద్యోగుల పట్ల పెనుభూతమై భయపెడుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను తరిమికొట్టడానికి ప్రతీఒక్కరు కలిసి రావాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్(టీఎస్‌సీపీఎస్‌ఈఏ) రాష్ట్ర అధ్యక్షుడు సితప్రజ్ఞ అన్నారు. సెప్టెంబర్ 1న సామూహిక సెలవులో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. హన్మకొండలోని జడ్పీ సమావేశ మందిరంలో సోమవారం సెప్టెంబర్ 1 సామూహిక సెలవు కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సితప్రజ్ఞ మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని సమష్టిగా సాధించి తీరుదామన్నారు. అయితే సీపీఎస్ నుంచి తప్పుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాస్తే సరిపోతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాసే ఒక్క లేఖ సీపీఎస్ ఉద్యోగుల బతుకుల్లో వెలుగు నింపుతుందని తెలిపారు. కేసీఆర్ చేతుల మీదుగానే మనం పాతపెన్షన్ విధానంలోకి మారాలని అన్నారు.మనం ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకమని ఆయన తేల్చి చెప్పారు.

ఈ సమస్య సెప్టెంబర్ 1, 2004 తర్వాత ఉద్యోగంలో చేరిన వారిదే అనుకుని ఇతర ఉద్యోగులు భావించకూడదని సితప్రజ్ఞ అన్నారు. ఇది అందరి సమస్యగా భావించి మద్దతు ఇవ్వాలని కోరారు. సెప్టెంబర్ 1, 2018 రోజు మళ్ళీ ఖిలాఫత్ దివాస్ జరుపుకునే పరిస్థితి రాకూడదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మనకోసం మనం ఒక్కరోజు సెలవు పెట్టాలని, ఇందుకోసం 40 ఉద్యోగ సంఘాలు సీపీఎస్ ఉద్యోగులకు మద్దతు ఇవ్వనున్నాయని తెలిపారు. సీపీఎస్‌లో వెయ్యి మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందితే వారికి ఇంత వరకు పెన్షన్ లేదన్నారు. 200 మందికి పైగా మరణిస్తే వారి కుటుంబానికి ఎలాంటి లబ్ధి చేకూరలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎస్ అమలుచేస్తున్న సమయంలోనే అప్పటి ఉద్యోగులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తే ఈ పరిస్థితి రాకపోయేదని పేర్కొన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఏర్పడిందే టీఎస్‌సీపీఎస్‌ఈఏ అని అన్నారు. సీపీఎస్ ఉద్యమానికి నాయకులు లేరని, పాత పెన్షన్ విధానమే మన లక్ష్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అయినా ప్రభుత్వాలు స్పందించకుంటే హైదరాబాద్‌లో సీపీఎస్ ఉద్యోగులు తమ కుటుంబాలతో సహా తరలివచ్చి జన జాతర జరుపుకుందామని అన్నారు. సీపీఎస్ రద్దు అయ్యేంత వరకు ఉద్యమం ఆపేది లేదని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగికి విరమణ తర్వాత సామాజిక భద్రత ముఖ్యమన్నారు. అది సీపీఎస్‌లో లేదని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఓరుగల్లు నుంచి ప్రారంభించబడిందని, ఇక్కడ మొదలయ్యే ప్రతీ ఉద్యమం తప్పకుండా విజయం సాధించి తీరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కందుల జీవన్‌కుమార్, ఇతర నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ రద్దుకు సహకరించిన పార్టీలనే ఆదరిద్దామని తెలిపారు. లేనిపక్షంలో సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చిన పార్టీలనే సమర్థిద్దామని, ఇలాగైతేనే మన డిమాండ్ నెరవేరుతుందని అన్నారు. ఈ సమావేశంలో సీపీఎస్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పంటపొలంలో లభించిన చేపతో రైతు

తమ్మడపల్లిలో అరుదైన చేప లభ్యం

1.3మీటర్ల పొడవు..7.5కిలోల బరువు

జనగామ, ఆంధ్రజ్యోతి: జనగామ జిల్లాలోని బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో ఓ రైతుకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో సోమవారం 1.3మీటర్ల పొడవున్న అరుదైన చేప లభించింది. గ్రామానికి చెందిన దొమ్మాట రవీందర్ వ్యవసాయ క్షేత్రానికి దేవాదుల కాలువ ద్వారా నీటి ప్రవాహంలో ఈ చేప కొట్టుకువచ్చింది. ఇది సుమారు 7.5కిలోల బరువు ఉండగా గ్రామస్థులు ఆశ్చర్యంగా తిలకించారు.



గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు

సెప్టెంబర్ 1ని పెన్షన విద్రోహ దినంగా పాటించాలి

తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ

వరంగల్ అర్బన్ ఎడ్యుకేషన్ : పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేసి కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టిన సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు వి.సోమశేఖర్, టి.లింగారెడ్డి కోరారు. సీపీఎస్‌ను రద్దు చేయాలనే నినాదంతో హన్మకొండలోని వరంగల్ అర్బన్ జిల్లా డీఈవో కార్యాలయం ఎదుట సోమవారం సాయంత్రం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలనే గోడపత్రికలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పులు, రాజ్యాంగ మౌలిక ధర్మాన్ని విస్మరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెన్షన్ జమలను స్టాక్ మార్కెట్ పరం చేసి వారి కుటుంబాలకు సామాజిక భద్రత లేకుండా చేశాయని విమర్శించారు. పాత పెన్షన్ విధానం పునరుద్ధరించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నప్పటికి నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. సీపీఎస్ అంతం కోసం అన్నిఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సంఘటితంగా పోరాటాలు చేయాలని వారు కోరారు. సంఘాలకు అతీతంగా సెప్టెంబర్ 1న నిర్వహించే ధర్నాలో పాల్గొనాలని వి.సోమశేఖర్,టి.లింగారెడ్డి కోరారు. సీపీఎస్ విధానాన్ని ప్రభుత్వ వెంటనే రద్దు చేయాలని, లేదంటే అక్టోబర్‌లో సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపడతామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు భోగేశ్వర్, వెంకట్‌రెడ్డి, సోమేశ్వర్, సంజీవరెడ్డి, రవీందర్‌రాజు, అశోక్, ఉప్పలయ్య, రఘువీర్, శ్రీనివాస్, లింగారావు, మనోజ్, ఆదిరెడ్డి, కిరణ్‌కుమార్, శ్రీనివాస్, బ్రహ్మాచారి, కృష్ణ, కరుణాకర్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్



మాట్లాడుతున్న విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్

మహబూబాబాద్ టౌన్ : విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం(టీఆర్‌వీకేఎస్) పోరాటాలు నిర్వహిస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేవీ.జాన్సన్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏబీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం టీఆర్‌వీకేఎస్ సమావేశాన్ని డివిజన్ అధ్యక్షుడు పంజాల రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్సన్ మాట్లాడుతూ 28 సంవత్సరాల తర్వాత విద్యుత్ శాఖలో వన్ యూనియన్ వన్ ఇండస్ట్రీ కోసం రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి, ఆర్టీసీ తరహాలో ఎన్నికలు నిర్వహిస్తోందన్నారు. వచ్చే నెల 9న ఎన్నికలు ఉన్నందున సంఘాల నేతలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. టీఆర్‌వీకేఎస్‌కు బల్బు గుర్తును కేటాయించారని పేర్కొన్నారు. టీఆర్‌వీకేఎస్ గెలుపుతోనే కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. టీఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో ఉద్యోగ నియామకాలు, పదోన్నతులు కల్పించిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. రైతులకు నిరంతరాయంగా కరెంటు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్‌వీకేఎస్‌ను గెలిపించుకుని సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం రవీందర్‌రావును టీఆర్‌వీకేఎస్ నేతలు ఘనంగా సన్మానించారు. సమావేశంలో రబ్బానీ, ఉదయ్‌భాస్కర్, నీలం శ్రీనివాస్, ప్రతాప్, డి.రవికుమార్, జంపిరావ్, వెంకన్న, సిహెచ్.వీరభద్రం, ఎమ్డీ.యాకూబ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

భళా చిన్నారి..!

గిన్నిస్‌బుక్ రికార్డు కోసం

నిమిషంలో 81 దేశాలను గుర్తించిన చిరుతేజ్‌సింగ్ రాథోడ్


అభినందించిన జాయింట్ కలెక్టర్ దామోదర్‌రెడ్డి



స్క్రీన్‌పై ప్రపంచ దేశాలను గుర్తిస్తున్న చిన్నారి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఓ చిన్నారి గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించడం కోసం ఒక్క నిమిషంలో స్క్రీన్‌పై 81 దేశాలను గుర్తించింది. వివరాలిలా వున్నాయి. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని యశోద గార్డెన్‌లో గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఎంపిక కార్యక్రమం సోమవారం నిర్వహించారు. మహబూబాబాద్ పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో నాలుగవ తరగతి చదువుతున్న భూక్య చిరుతేజ్‌సింగ్ రాథోడ్ తొమ్మిది సంవత్సరాల వయస్సులోనే ప్రపంచ దేశాల అవుట్‌లైన్ మ్యాప్ ఆధారంగా నిమిషంలోనే 81 దేశాలను గుర్తించి అందరిని అబ్బురపరిచింది. చిన్నారి ప్రదర్శన వీడియోను ఢిల్లీలోని గిన్నిస్‌రికార్డు సంస్థ అధికారులు పరిశీలించి ఫలితాన్ని వెల్లడిస్తారని హాజరైన ప్రతినిధులు స్పష్టం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జేసీ కె.దామోదర్‌రెడ్డి చిన్నారిని అభినందించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ అతిచిన్న వయస్సులోనే గిన్నిస్ రికార్డులో తన పేరును నమోదు చేసుకోవడం కోసం అత్యంత మేధా సంపత్తిని పెంపొందించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ భూక్య ఉమమురళీనాయక్, ఎంఈవో పూల్‌చంద్, హోంనారాయణలోయ, శ్రీచైతన్య పాఠశాల యాజమాన్యం శ్రీధర్, శ్రీవిద్య, డీజీఎం తీగల జయలక్ష్మి, ప్రిన్సిపాల్ దాసరి మధు, ఏవో సుధాకర్, డీన్ లక్ష్మీనారాయణ, విద్యార్థిని తల్లిదండ్రులు కిరణ్‌సింగ్, వసంత పాల్గొన్నారు.

మాజీ మంత్రి సమ్మయ్య మృతి



పరకాల (వరంగల్ రూరల్ జిల్లా) : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బొచ్చుసమ్మయ్య(78) అనారోగ్యంతో సోమవారం హైదరాబాద్‌లో మరణించారు. వరంగల్ రూరల్ జిల్లా పరకాల పట్టణంలోని దళితవాడకు చెందిన బొచ్చు నర్సయ్య - కమలమ్మ దంపతులకు 1948లో సమ్మయ్య జన్మించారు. 10వ తరగతి వరకు పరకాలలోనే విద్యను అభ్యసించి హన్మకొండ, హైదరాబాద్‌లో ఎల్ఎల్‌బీ వరకు చదువుకున్నారు. ఈ క్రమంలో సమ్మయ్య ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి 1977లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1978లో జరిగిన శాసనసభఎన్నికల్లో పరకాల నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ క్రమంలో రెండు పర్యాయాలు మంత్రిగా పరకాల షెడ్యూల్ కులాల రిజర్వుడు నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ సందర్భంలోనేఅప్పటి ముఖ్యమంత్రులు మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కరరెడ్డి, భవనం వెంకట్రామ్ క్యాబినెట్‌లో పట్టుపరిశ్రమ శాఖ, మత్స్యశాఖ మంత్రిగా పనిచేశారు. 1985 ఉప ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అలాగే సమ్మయ్య చాలాకాలం తర్వాత ఎస్సీ, ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యుడిగా కొనసాగారు. తదనంతరం సమ్మయ్య టీఆర్ఎస్‌లో చేరి ఇమడలేక.. మళ్లీ కాంగ్రెస్‌లోకి వచ్చి కొనసాగుతున్నాడు. హన్మకొండలోని తన ఇంట్లో 15 రోజుల క్రితం సమ్మయ్య జారిపడగా తలకు బలమైన దెబ్బ తగిలింది.దీంతో కోమాలోకి వెళ్లిన సమ్మయ్యకు హన్మకొండలో ప్రాథమిక చికిత్స జరిపించి వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న సమ్మయ్య సోమవారం ఉదయం మరణించారు. సమ్మయ్య మృతితో పరకాల ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమ్మయ్యకు భార్య ప్రమీలతో పాటు కుమారుడు సృజయ్‌కిరణ్, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సమ్మయ్య మృతి వార్త తెలుసుకున్న వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయించింది. అలాగే అధికారికంగా ఉత్తర్వులు అందిన వెంటనే తగిన ఏర్పాటు చేస్తామని పరకాల ఏసీపీ వైవీఎస్ సుధీంద్ర తెలిపారు.

నేడు పరకాలలో అంత్యక్రియలు

స్వగృహమైన పరకాలలో మాజీ మంత్రి బొచ్చు సమ్మయ్య అంత్యక్రియలు మంగళవారం నిర్వహించనున్నారు. కుమారుడు సృజయ్‌కిరణ్ సంగారెడ్డి జిల్లాలోని నారాయణకేడ్‌లో సివిల్ కోర్టు జడ్జిగా విధులు నిర్వహిస్తున్నాడు. తండ్రి మృతిపై పూర్తి సమాచారం అందకపోయేసరికి రావడం ఆలస్యం కావడంతో దహన సంస్కారాలను వాయిదా వేశారు.

పలువురి సంతాపం..

ఇదిలా ఉండగా సమ్మయ్య మరణం పట్ల మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొచ్చు కృష్ణారావు, గోల్కొండ సదానందం తదితరులు సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

భూపాలపల్లి డీఈవోగా వాసంతి



భూపాలపల్లి టౌన్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖాధికారిగా వాసంతి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి రంజీవ్ ఆచార్య సోమవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. వాసంతి తొలుత జిల్లాల విభజనలో భాగంగా కొత్తగా ఏర్పడ్డ మహబూబాబాద్ డీఈవోగా పని చేశారు. అనంతరం దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. ఈనెల 20న తిరిగి రిపోర్ట్ చేశారు. ఈ క్రమంలో ఆమెను భూపాలపల్లి డీఈవోగా నియమించినట్లు సమాచారం. భూపాలపల్లి జిల్లాలో మొదట సహదేవుడు రెగ్యులర్ డీఈవోగా చేరి పలు ఆరోపణలు ఎదుర్కొని బదిలీపై వెళ్లిన విషయం విదితమే. అనంతరం వరంగల్ రూరల్ డీఈవో నారాయణరెడ్డికి ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించారు. నారాయణరెడ్డికి పనిభారం పెరిగిన నేపథ్యంలో ములుగు సబ్‌కలెక్టర్ గౌతమ్‌కు ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించారు. తాజాగా రెగ్యులర్ డీఈవోగా వాసంతిని నియమించారు.

జిల్లా కోర్టులో ఉద్యోగాలకు రాత పరీక్ష

వరంగల్ లీగల్ : జిల్లా కోర్టులో వివిధ ఉద్యోగాలకు రాత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా జడ్జి ఇ.తిరుమలదేవి తెలిపారు. ఈ మేరకు సోమవారం ప్రకటన జారీ చేశారు. ఈ నెల 27న జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు రాత పరీక్ష ఉంటుందని, పరీక్షా కేంద్రాన్ని వరంగల్ కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 9 జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు 2,513 మంది పరీక్షకు హాజరవుతున్నారని న్యాయమూర్తి తెలిపారు. అదే విధంగా సెప్టెంబర్ 3న జరిగే ఎగ్జామినర్స్, ఫీల్డ్ అసిస్టెంట్లకు, సెప్టెంబర్ 10న జరిగే టైపిస్ట్, కాపీయిస్ట్‌లకు జిల్లా కోర్టు ఆవరణలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జడ్జి తెలిపారు. రెండు ఎగ్జామినర్ల పోస్టులకు 111 మంది అభ్యర్థులు, రెండు ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులకు 49 మంది, మూడు టైపిస్ట్ పోస్టులకు 86 మంది, ఆరు కాపీయిస్ట్ పోస్టులకు 107 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. కాగా 2013లో జారీ అయిన ఉద్యోగ భర్తీ నోటిఫికేషన్‌ను అనుసరించి ఈ నియామకాలు చేపట్టినట్లు జిల్లా జడ్జి ఇ.తిరుమలదేవి తెలిపారు.

శ్రీలంక టీ20 క్రికెట్‌కు చింతపల్లి రాకేష్



కురవి(మహబూబాబాద్ జిల్లా) : కురవి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన జెర్రిపోతుల రాకేష్ శ్రీలంకలో జరిగే అంతర్జాతీయ టీ20 క్రికెట్‌కు ఎంపికయ్యాడు. రాకేష్ సోమవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయం నుంచి శ్రీలంకకు వెళ్లాడు. శ్రీలంకలోని కొలంబో వెల్లెస్లా క్లబ్ నిర్వహిస్తున్న ఈ టోర్నీ ఈ నెల 23 నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు జరగనుంది. ఇండియా, పాకిస్తాన్, శ్రీలంక జట్లు టోర్నీలో తలపడనున్నాయి. హైదరాబాద్‌లో ఇంటర్ పూర్తి చేసిన రాకేష్ క్రికెట్‌లో తన ప్రతిభతో జూనియర్స్‌లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగాడు. హైదరాబాద్‌లోని జింఖానా క్రికెట్ స్టేడియంలో పూర్తి స్థాయి శిక్షణ తీసుకుంటున్నారు. రాకేష్ అంతర్జాతీయ టోర్నీకి ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు రంగన్న-తారతో పాటు గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

ప్రాచీన ఆలయాలను కాపాడుకోవాలి

వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు రామాచారి

వెంకటాపురం(రామప్ప) : ప్రాచీన ఆలయాలను కాపాడుకోవాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు రామాచారి అన్నారు. జయశంకర్ జిల్లా వెంకటాపురం మండలం పాలంపేట గ్రామంలో రామప్ప దేవాలయం ప్రాకారం కూలిన ప్రాంతాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన శిల్పసంపదను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. 800 ఏళ్ల చరిత్ర కలిగిన రామప్ప దేవాలయంతో పాటు ఉప ఆలయాలను పరిరక్షించాలని కోరారు. ఈ దిశగా పురావస్తుశాఖ అధికారులు పట్టించుకోవాలన్నారు. అధికారుల తీరుతో ఇప్పటికే ఎన్నో ఆలయాలు శిథిలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పునరుద్ధరణ పేరుతో ఆలయాలను విప్పి కుప్పపెట్టారని తెలిపారు. ఇప్పటికైనా స్పందించి ఆలయాల రక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని రామాచారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి బండి చక్రపాణి, నాయకులు కన్నం వెంకటేశ్వర్లు, బజరంగ్‌దళ్ జిల్లా అధ్యక్షుడు పునీత్‌రావు, మొగిలి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

భార్యను హత్య చేసిన భర్త

నర్సంపేట పట్టణంలో ఘటన

దారుణానికి ఒడిగట్టిన భర్త సంపత్




మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ దేవేందర్‌రెడ్డి, తల్లి మృతితో రోదిస్తున్న కూతురు

నర్సంపేట టౌన్ (వరంగల్ రూరల్ జిల్లా): జీవితాంతం తోడుగా ఉండాల్సిన భర్త ఆమె పాలిట కాలయముడయ్యాడు. ఎదురించలేని నిస్సహాయ స్థితిలో ఉన్న భార్య తలపై రోకలిబండతో కొట్టి చంపిన సంఘటన నర్సంపేట పట్టణంలో సోమవారం జరిగింది. మృతురాలి తండ్రి వివరాల ప్రకారం... ఖానాపురం మండలం రంగాపురం గ్రామానికి చెందిన గోక నర్సయ్య-సారమ్మ దంపతుల కూతురు మమత(36)కు చెన్నారావుపేట మండలం గురిజాలలోని పర్స సంపత్‌తో 18ఏళ్ల క్రితం వివాహమైంది. సంపత్ నర్సంపేట నగర పంచాయతీ ఎదురుగా వాచ్ సెంటర్‌ను నిర్వహిస్తుండగా హనుమాన్ టెంపుల్ వెనుక వీధిలో ఇల్లు నిర్మించుకొని ఉంటున్నాడు. వీరికి సాయికృష్ణ(17), స్వాతి(13) పిల్లలు ఉన్నారు. ఆరు సంవత్సరాల క్రితం సంపత్ ఓ మహిళతో వివాహేతరసంబంధం ఏర్పర్చుకొని మద్యానికి బానిసయ్యాడు. రోజు ఇంటికి తాగి వచ్చి భార్యతో గొడవ పడడంతో పంచాయితీలు నిర్వహించినా మార్పు రాలేదు. విసిగిపోయిన మమత పోలీసులను ఆశ్రయించగా కోర్టులో కేసు నడుస్తుంది. నాటి నుంచి కుటుంబాన్ని వదిలి సంపత్ వేరే ఇంట్లో ఉంటూ అప్పుడప్పుడు ఇక్కడికి వస్తుండేవాడని మమత తండ్రి రోదిస్తూ తెలిపారు. సంపత్ తన కుమారుడు సాయికృష్ణను నెల రోజుల క్రితం హైదరాబాద్‌కు తీసుకెళ్లి అక్కడే ఉంటున్నాడు. సోమవారం మధ్యాహ్నం నర్సంపేటకు చేరుకున్న సంపత్ భార్య మమత వద్దకు వెళ్లాడు. గొడవ పడిన సంపత్ రోకలిబండతో మమత తలపై కొట్టి చంపి పరారయ్యాడు. స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన కూతురు స్వాతి తలుపులు తెరిచి చూడగా రక్తపు మడుగులో పడి ఉన్న తల్లిని చూసి కేకలు వేసింది. దీంతో చుట్టుపక్కల వారు చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. టౌన్ సీఐ దేవేందర్‌రెడ్డి, ఎస్సై నాగ్‌నాథ్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.

వడలుతున్న పత్తి మొక్కలు

రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

డాట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.ఉమారెడ్డి



రైతులకు సూచనలిస్తున్న డాట్ సెంటర్ కోఆర్డినేటర్ ఉమారెడ్డి

వరంగల్ అర్బన్ అగ్రికల్చర్ : ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల పత్తి, మొక్కజొన్న, వరి, అపరాల పంటలకు చాలా మేలు జరిగినప్పటికి అక్కడక్కడ పత్తి చేలలో మొక్కలు వడలుతున్నట్లు డాట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.ఉమారెడ్డి తెలిపారు. ముఖ్యంగా బరువైన నేలల్లో పత్తి మొక్కలు వడలిపోతున్నట్లు చెప్పారు. పత్తి పంటను సోమవారం సందర్శించిన ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. తేమశాతం ఎక్కువగా ఉండి గాలి ప్రసరణ లేక పోషకాల లభ్యత కొరవడడం లాంటి సమస్యల వల్ల తాత్కాలికంగా పత్తి మొక్కలు వడలుతున్నట్లు కనిపిస్తుందని వివరించారు. వర్షాలు తగ్గగానే నేల ఆరిన వెంటనే మామూలు స్థితికి చేరుకుంటాయని ఆయన తెలిపారు. దీనిని తెగులుగా భావించి రైతులు ఆందోళన చెంది అనేక రకాల మందులను పిచికారి చేస్తున్నారని, అది తేమ, నేలకు సంబంధించిన సమస్య అయినందున ఎండలు వచ్చే వరకు ఆగితే సరిపోతుందని తెలిపారు. మొక్క బలహీన పడకుండా ఉండేందుకు లీటరు నీటికి 10 గ్రాముల చొప్పున 19.19.19.. మూడు గ్రాముల ఆగ్రోమిన్ వంక్స్, ఒక గ్రాము కార్బండిజం కలిపి మొక్కలపై పిచికారి చేయాలని ఉమారెడ్డి తెలిపారు. చేను మొత్తం కాకుండా అక్కడక్కడ పత్తి మొక్కలు వడిలినట్లయితే లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజంను కలిపి మొక్క మొదట్లో స్ప్రే చేస్తే సరిపోతుందని తెలిపారు. పత్తిలో పిండినల్లి ఆశించినట్లయితే ప్రొఫెనోపాస్ 15 లీటర్ల నీటికి సుమారు 5 గ్రాములు కలిపి పిచికారి చేయాలన్నారు. తామర పురుగులు, తేనుబంక లాంటి రసం పీల్చే పురుగుల నిర్మూలనకు లీటరు నీటికి 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 1.5గ్రాముల ఎసిఫేట్ లాంటి మందులను, పచ్చదోమ ఉధృతి ఎక్కువగా ఉంటే ఎకరానికి 800 గ్రాముల ఫ్లోనికామిడ్‌ను పిచికారి చేయాలని తెలిపారు. గులాబి రంగు పురుగు ఉధృతి ఎక్కువగా లేనందున అనవసరంగా మందులను పిచికారి చేయనక్కర లేదన్నారు. దానికి బదులు వేపనూనె 5మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనికోఆర్డినేటర్ ఉమారెడ్డి తెలిపారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

కలెక్టర్ శ్రీదేవసేన ● గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ



గ్రీవెన్స్ సెల్‌లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ శ్రీదేవసేన

జనగామ టౌన్: ప్రజాసమస్యల పరిష్కారానికి సత్వరం చర్యలు చేపట్టాలని కలెక్టర్ శ్రీదేవసేన అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్ సెల్ ప్రారంభించి దాదాపు నాలుగు గంటల పాటు ప్రజలతో మమేకమై వివిధ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. జిల్లా అధికారులు ప్రజాసమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని గ్రీవెన్స్‌కు వస్తుంటారని అధికార యంత్రాంగం ప్రజల ఆశలు వమ్ముచేయొద్దన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏవో విశ్వప్రసాద్‌తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వివిధ సమస్యలపై 80 మంది దరఖాస్తులు అందించారు. పట్టాల మంజూరు చేసిన తమకు ఇళ్ల స్థలాలు చూపించాలని మూడో విడత ఇందిరమ్మ పథకం లబ్ధిదారులు మునిసిపల్ వైస్ చైర్మన్ నాగారపు వెంకట్, బీజేపీ కన్వీనర్ పవన్‌శర్మ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు మెమోరాండం అందించారు. అర్హులకు న్యాయం చేకూరుస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. లింగాలఘణపురం మండలం నవాబుపేట రిజర్వాయర్ భూనిర్వాసితులు రంగు రాధాబాయి, సత్యం, నాగేందర్, ఇన్నమ్మ తమకు ఇంతవరకు పరిహారం అందలేదని ఫిర్యాదు చేయగా తక్షణం చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

నిరుద్యోగ యువతి పిట్టల స్రవంతి ఉద్యోగ అవకాశం కోసం దరఖాస్తు చేసుకోగా విద్యావలంటీర్‌గా అవకాశం ఇవ్వాలని డీఈవోను ఆదేశించారు. బచ్చన్నపేట మండలం కట్కూర్‌కు చెందిన మల్లయ్య అనే వృద్ధుడి భూసమస్యను పరిష్కరించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. బీసీ కార్పొరేషన్ రుణాలు అందడం లేదని శోభన్, పరశురాములు విజ్ఞప్తి చేశారు. భూసమస్యలు, రేషన్‌కార్డులు, పింఛన్ల కోసం చేసుకున్న దరఖాస్తులపై కలెక్టర్ వెంటనే స్పందించారు.

భూనిర్వాసితులకు న్యాయం చేస్తా : ఎమ్మెల్యే ఎర్రబెల్లి



పాలకుర్తిలో మాట్లాడుతున్న దయాకర్‌రావు

పాలకుర్తి : పాలకుర్తి రిజర్వాయర్‌లో భూములు కోల్పోతున్న బమ్మెర, దర్దెపల్లి శివారు గూడెల్లగూడెం గ్రామాల భూనిర్వాసితులకు న్యాయం చేస్తానని ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో భూనిర్వాసితులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దయాకర్‌రావు మాట్లాడుతూ రిజర్వాయర్ కింద భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ఎకరానికి రూ. 7లక్షలు ఇస్తుందని అధికారులు ప్రకటించారని పేర్కొన్నారు. కాగా, కలెక్టర్, రాష్ట్ర రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లి ఎకరానికి రూ. 8 లక్షలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నెల 23న పాలకుర్తిలో మరోసారి జాయింట్ కలెక్టర్‌తో సమావేశం నిర్వహిస్తామన్నారు. సమావేశంలో డీఆర్వో మాలతి, ఎంపీపీ భూక్య దల్జీత్‌కౌర్, డీటీ గణేష్, ప్రజాప్రతినిధులు నాగిరెడ్డి, పుల్లయ్య, సుధాకర్, పార్వతి, నాయకులు రాంబాబు, యాకాంతరావు, దీపక్, ఏలేంద్ర తదితరులు ఉన్నారు.

6వ రోజుకు చేరిన సెర్ప్ ఉద్యోగుల సమ్మె

జనగామ టౌన్: జిల్లా కేంద్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మె సోమవారం ఆరో రోజుకు చేరింది. ఉద్యోగులు కలెక్టరేట్ వరకు ర్యాలీగా తరలివెళ్లి కలెక్టర్ శ్రీదేవసేనకు మెమోరాండం అందించారు. కార్యక్రమంలో రాజమహేశ్వర్‌రెడ్డి, శ్రీధర్, మంజుభార్గవి, అరుణ, రవీందర్, సోమ్లానాయక్, మహేష్, శ్రీధర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలను భక్తిభావంతో జరుపుకోవాలి

శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు తప్పవు : ఏసీపీ సంజీవరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ పుల్లా సంజీవరావు

రఘునాథపల్లి: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తిభావంతో ప్రశాంతంగా జరుపుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ పుల్లా సంజీవరావు సూచించారు. రానున్న వినాయకచవితి పండుగను పోలీస్‌స్టేషన్ ఆవరణలో మండలంలోని ప్రజాప్రతినిధులు, మహిళ, యువజన సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పలువురితో సోమవారం ఆయన శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ఇతరులకు ఇబ్బంది కల్గకుండా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మండపాలను మజీద్, చర్చిలకు దూరంగా ఉండేట్లు, విగ్రహం ఏర్పాటు చేయడానికి గ్రామపంచాయితీ, ట్రాన్స్‌కో అధికారుల అనుమతి తీసుకోవాలని సూచించారు. డీజేలకు అనుమతి లేదని, మండపాలలో రాత్రి పూట పడుకునే వారి వివరాలను స్థానిక పోలీసులకు తెలియజేయాలన్నారు. నిమజ్జనం రోజు పోలీసుల అనుమతి తీసుకొని రాత్రి 9.30 గంటలలోపే నిమజ్జన కార్యక్రమం పూర్తి చేసుకోవాలన్నారు.

ఉత్సవాలు విజయవంతంగా ముగిసే వరకు ప్రజలు పోలీసులకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జనగామ రూరల్ సీఐ బి.తిరుపతి, రఘునాథపల్లి, లింగాలఘణపురం, గుండాల ఎస్‌ఐలు వేణుగోపాల్, పురందర్ భట్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు గొరిగె ఇస్తారి, భూక్య హస్సేన్, ప్రభాకర్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'పురుగుల బారి నుంచి పంటలను కాపాడుకోవాలి'



శాతాపురంలో పంటలను పరిశీలిస్తున్న డీఏవో వీరూనాయక్

పాలకుర్తి : పంటలకు పురుగుసోకకుండా రైతులు కాపాడుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి వీరునాయక్ సూచించారు. సోమవారం మండలంలోని శాతాపురం గ్రామంలో పత్తి పంటను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పత్తి పంటకు రసం పీల్చే పురుగులు, తెల్ల దోమ, పేనుబంక, మసిపేను ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. రసం పీల్చే పురుగు ఉత్పత్తి అధికమైతే మొక్క పెరుగుదల క్షీణించి పూత రాలుతుందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు మునుపనకు గురై నష్టపోకుండా ఉండేందుకు రైతులు పంటలకు బీమా చేసుకోవాలన్నారు. ఆయన వెంట సర్పంచ్ లక్ష్మీ, ఏఈవోలు సరిత, శ్రావణిలు ఉన్నారు.

ఈజీఎస్ సిబ్బంది అంకితభావంతో పని చేయాలి

● డీఆర్‌డీవో పీడీ జయచంద్రారెడ్డి ● నిర్లక్ష్యం చేసిన ఫీల్డ్ అసిస్టెంట్లకు జరిమానా ● టీఏ, ఎఫ్‌ఏలపై ఆగ్రహం

నర్మెట: ఉపాధి హామీలో పని చేసే ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు కూలీలకు సరైన పనులు కల్పించి రికార్డులను సక్రమంగా నమోదు చేయాలని డీఆర్‌డీవో పీడీ జయచంద్రారెడ్డి అన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా సోమవారం మండలకేంద్రంలోని ఈజీఎస్ కార్యాలయ ఆవరణలో 10వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. ప్రజావేదికకు పీడీ జయచంద్రారెడ్డి, ఎంపీపీ భూక్య పద్మ, ఎంపీడీవో సత్యాంజనేయప్రసాద్, ఎస్‌ఆర్‌పీ వెంకటేష్‌లు హాజరయ్యారు. నర్మెట, తరిగొప్పుల మండలాల్లోని 18 గ్రామాలు, 63 హబిటేషన్స్‌లో ఈజీఎస్‌లో భాగంగా 3709 పనులకు గాను రూ. 4 కోట్ల, 58 లక్షల 20వేల 145 పనులు జరిగాయి. మొదటగా వెల్దండ గ్రామంలో చేపట్టిన సామాజిక తనిఖీ వివరాలను డీఆర్పీలు సభ దృష్టికి తీసుకొచ్చారు. మస్టర్లలో కూలీల సంతకాలు లేకుండానే డబ్బులు చెల్లించినట్లు డీఆర్పీ సభకు తెలిపారు. నర్సాపూర్ ఫీల్డ్ అసిస్టెంట్ 7 రిజిస్టర్లు మెయింటనెన్స్ చేయాల్సి ఉండగా 5 రిజిస్టర్లను మాత్రమే నిర్వహిస్తున్నారు. గండిరామవరం రాజరాజేశ్వరి గ్రూప్ మేట్ మస్టర్లలో కూలీల సంతకాలు పెట్టి రూ. 19 వేలు విత్‌డ్రా చేశారు. అధికారులు ఎవరు ఫీల్డ్ విజిట్ చేయడం లేదని తనిఖీలో వెల్లడైందని డీఆర్పీ తెలిపారు. విధుల్లో అలసత్వం వహించి రికార్డులు, మస్టర్లు సక్రమంగా నిర్వహించని ఎఫ్‌ఏలకు, టీఏలకు, కంప్యూటర్ ఆపరేటర్లకు ఫైన్ విధించారు. వెల్దండ టీఏకు, రూ. 500, ఎఫ్‌ఏకు రూ. 500, బెన్ ఫిషర్స్‌కు రూ. 1025, హన్మంతాపూర్ టీఏకు రూ. 8019, ఎఫ్‌ఏకు రూ. 500, గండిరామవరం ఎఫ్‌ఏకు రూ. 3000, మేట్‌కు రూ. 1275, తరిగొప్పుల కంప్యూటర్ ఆపరేటర్‌కు రూ.200, నర్సాపూర్ టీఏకు రూ. 3000, ఎఫ్‌ఏకు రూ. 500 ఫైన్ విధించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రాత్రి పొద్దుపోయే వరకు ప్రజావేదికను కొనసాగించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పర్యవేక్షకులు శ్రీనివాస్, సంపత్‌రావు, ఏపీవో రాజకరుణ, ఈసీ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం

ఆరో రోజు కొనసాగిన సమ్మె



జనగామలో సమ్మె చేస్తున్న తపాలా ఉద్యోగులు



రఘునాథపల్లిలో సమ్మె చేస్తున్న తపాలా ఉద్యోగులు

జనగామ టౌన్: జనగామ జిల్లా కేంద్రంలోని హెడ్‌పోస్టాఫీస్ వద్ద సోమవారం పోస్టల్ ఉద్యోగుల సమ్మె 6వ రోజు విజయవంతంగా కొనసాగింది. గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం ఆలిండియా యూనియన్ నేత వెంకటేశ్వర్లు సమ్మె శిబిరం సందర్భంగా మాట్లాడారు. ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ఆందోళనలో యూనియన్ డివిజన్ అధ్యక్షుడు నర్సయ్య, వీరన్న, స్వాములు, ఇసాక్, జహీద్, శ్రీనివాస్, బాపూజీ, రాములు, యాదయ్య పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో...

రఘునాథపల్లి: మండలంలో గ్రామీణ తపాలా ఉద్యోగులు చేస్తున్న సమ్మె సోమవారం ఆరో రోజుకు చేరుకుంది. తపాలా ఉద్యోగులు సోమవారం పోస్టాఫీసుల ఎదుట ధర్నా నిర్వహించారు. సమ్మెతో పార్శిళ్ల పంపిణీ, ఉత్తరాల బట్వాడ నిలిచిపోయింది. ఉమ్మడి జిల్లాలో 1150 మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నారని డివిజన్ సెక్రటరీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మల్లేష్ చంద్ర కమిటీ రిపోర్టును అమలు చేసి రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొమురరెడ్డి, నాగరాజు, ముజాంగిద్, విష్ణు, విశ్వనాథ్, సుమన్, రామాచారి పాల్గొన్నారు.



కాకతీయ యూనివర్సిటీకి కొత్త కళ



- 'న్యాక్'ను మెప్పించేందుకు కసరత్తు
- 'ఏ ప్లస్' గ్రేడ్ సాధనే లక్ష్యంగా సన్నద్ధత
- రూ.3 కోట్లతో వర్సిటీ భవనాలు, రోడ్ల మరమ్మతులు
- ప్రగతి నివేదికలతో అన్ని విభాగాలు సిద్ధం

❑ హన్మకొండ, ఆంధ్రజ్యోతి

నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్(న్యాక్) రాక కోసం కాకతీయ విశ్వవిద్యాలయం వేయికళ్లతో ఎదురుచూస్తోంది.. ఈనెల 28 నుంచి 30 వరకు న్యాక్ బృందం పర్యటన కొనసాగనున్న నేపథ్యంలో కేయూ క్యాంపస్, దాని అనుబంధ కళాశాలల్లోని బోధన, బోధనేతర విభాగాలన్నీ అప్రమత్తమయ్యాయి.. న్యాక్ ప్రతినిధులకు సమర్పించేందుకుగానూ ప్రగతి నివేదికలను సిద్ధం చేసుకోవడంలో ఆయా విభాగాధిపతులు నిమగ్నమయ్యారు.. గతంలో రెండుసార్లు న్యాక్ కేయూను సందర్శించి వరుసగా బీ ప్లస్, ఏ గ్రేడ్‌లను ఇచ్చింది. ఈసారి ఏ ప్లస్ గ్రేడ్ వరించాలని ఆశిస్తున్నారు.

ఆ మూడు రోజులు కీలకం..

న్యాక్ బృందం వరంగల్‌లో పర్యటించేది మూడు రోజులే(ఈనెల 28 నుంచి 30 వరకు). ఈ వ్యవధిలోనే కేయూ పరిధిలోని అన్ని కాలేజీలను, క్యాంపస్‌లోని అన్ని విభాగాలను, గ్రంథాలయాలను, క్రీడా విభాగాల్ని, ఇతర సెంటర్లను బృందం ప్రతినిధులు తనిఖీ చేస్తారు. వాటి పనితీరును అధ్యయనం చేస్తారు. నిర్వహణ సంబంధిత సమాచారాన్ని సేకరిస్తారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కేయూలోని అన్ని విభాగాలు తమ ప్రగతి, సాధించిన రికార్డులు, విజయాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన నివేదికలతో సన్నద్ధం అవుతున్నారు. తమ కరికులం(సిలబస్) పరిశోధన, ప్రాజెక్టులు, నిర్వహించిన సదస్సులు అందుకున్న అవార్డులు, విద్యార్థులు సాధించిన విజయాలు, అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలపై న్యాక్‌కు వివరించేందుకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లను ఇప్పటికే సిద్ధం చేసుకోవడం విశేషం. వివిధ విభాగాల అధిపతులకు ఇప్పటికే పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై మాక్ రిహార్సల్స్ కూడా నిర్వహించారు.


ముస్తాబైన కేయూ క్యాంపస్‌లోని ఒక విభాగం

ఇది మూడోసారి..

- కేయూను న్యాక్ సందర్శించడం ఇది మూడో సారి.
- 2003లో ప్రొఫెసర్ సి.కొకాటే వైస్‌చాన్సలర్‌గా ఉన్నప్పుడు తొలిసారి న్యాక్ కేయూను సందర్శించింది. అప్పుడు బీ ప్లస్ గ్రేడ్ లభించింది.
- 2009లో వీసీగా ప్రొఫెసర్ లింగమూర్తి హయాంలో రెండోసారి న్యాక్ సందర్శించి, ఏ గ్రేడ్ ఇచ్చింది.
- ఈదఫా మూడోసారి పర్యటనలో న్యాక్ కేయూను పరిశీలించి, ఏ గ్రేడ్‌ను కేటాయిస్తుందో వేచిచూడాలి.

ఉద్యోగులు, విద్యార్థుల చొరవ..

న్యాక్ రాకను పురస్కరించుకొని రూ.3కోట్ల వ్యయంతో కేయూ క్యాంపస్‌లో కొత్త రోడ్లు నిర్మించారు. ప్రస్తుతమున్న అంతర్గత రహదారుల మరమ్మతు చేపట్టారు. అన్ని విభాగాలకు రంగులు వేసి అందంగా తీర్చిదిద్దారు. విద్యుత్‌దీపాలు ఏర్పాటుచేశారు. క్యాంపస్‌ను అద్దంలా తీర్చిదిద్దడానికి ఈనెల 19 నుంచి ఎన్‌ఎస్‌ఎస్ మెగా శిబిరం ప్రారంభమైంది. వారం పాటు సాగే ఈ శిబిరంలో పాల్గొంటున్న విద్యార్థులు క్యాంపస్ అంతటిని శుభ్రం చేస్తున్నారు. పిచ్చి మొక్కలను తొలగిస్తున్నారు. మురికి గుంటలను పూడ్చుతున్నారు. మొక్కలను నాటుతున్నారు. పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేలా చూస్తున్నారు. అధ్యాపకులు, ఉద్యోగులు, పూర్వ విద్యార్థులు, నగర ప్రముఖులు ఈ కార్యక్రమంలో తలోచేయివేస్తున్నారు. న్యాక్‌ను మెప్పించడానికి చెమటోడ్చుతున్నారు. అవసరమైతే అదనపు గంటలు పనిచేయాల్సిందిగా వివిధ సంఘాలు ఉద్యోగులకు పిలుపునిచ్చాయి. న్యాక్ పర్యటనకు వర్సిటీ సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆగస్టు 20, 27 తేదీలను(ఆదివారాలనూ) యూనివర్సిటీ పని దినాలుగా ప్రకటించింది. న్యాక్ సందర్శన దృష్ట్యా ఉద్యోగులెవ్వరూ సెలవు తీసుకోరాదని కోరింది. వీసీ ఆర్. సాయన్న, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. పురుషోత్తం న్యాక్‌ను మెప్పించే పనిలో నిమగ్నమయ్యారు. క్యాంపస్‌లోని అన్ని విభాగాలను సందర్శిస్తూ అక్కడ జరుగుతున్న పనులను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నారు. అవసరమైన సూచనలు, సలహాలను ఇస్తున్నారు.

విభాగాధిపతులతో వీసీ సమీక్ష..

న్యాక్ సందర్శనను పురస్కరించుకొని కేయూలో సోమవారం అన్ని విభాగాల అధిపతులు, విద్యావేత్తలు, ప్రముఖులతో వీసీ సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించారు. న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్‌ను వర్సిటీకి సాధించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తచర్యలపై అందరి అభిప్రాయాలను సేకరించారు. ఈ సారి కేయూ ఏ ప్లస్ గ్రేడ్‌ను సాధించగలదన్న విశ్వాసం అందరిలోనూ ఉందన్నారు.

మంచి గ్రేడింగ్ దక్కితే మహర్దశే..

- వాస్తవానికి న్యాక్ బృందం పర్యటన కేయూకు ఎంతో ప్రతిష్ఠాత్మకమైందే. ఎందుకంటే ఆ బృందం నివేదిక ప్రకారం లభించే గ్రేడ్‌తో వర్సిటీకి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి.
- కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు యూజీసీ, హెచ్‌ఆర్‌డీ, సీఎస్ఐఆర్, డీఎస్‌టీ(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ), ఆర్‌యూఎస్‌ఏ(రాష్ట్రీయ ఉచ్ఛతర్ శిక్షా యోజన) వంటి పలు కార్యక్రమాలు, పథకాలు, విభాగాల నుంచి నిధులు వర్సిటీకి రావాలంటే న్యాక్ నుంచి మంచి గ్రేడ్ పొంది ఉండాలి.
- ఏ ప్లస్ తరహా అత్యుత్తమ గ్రేడ్ కేయూకు లభిస్తే ఈ నిధులన్నీ మంజూరవుతాయి. తద్వారా విద్యార్థుల బహుముఖ వికాసానికి బాటలుపడతాయి. బోధనాపరమైన మౌలిక వసతులు మరిన్ని అందుబాటులోకి వస్తాయి.
- మంచి ర్యాంక్ లభిస్తే విశ్వవిద్యాలయం స్థాయి పెరుగుతుంది. అడ్మిషన్ పొందేందుకు మరింతమంది విద్యార్థులు ముందుకొచ్చే అవకాశాలు ఉంటాయి. ఇలాంటి విశ్వవిద్యాలయాల నుంచి పట్టాలతో బయటకొచ్చే విద్యార్థులకు ఉద్యోగాల మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంటుంది. మంచి కంపెనీల్లో ప్లేస్‌మెంట్లు లభిస్తాయి.



తపాలా సేవలకు.. సమ్మె స్ట్రోక్

గ్రామీణ తపాలా శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు నిరవధిక సమ్మె బాటపట్టారు. గత వారం రోజులుగా వారి సమ్మె కొనసాగుతోంది.. సిబ్బంది సమ్మెలో ఉండటంతో ఉత్తరాల బట్వాడాతో పాటు మెయిల్ కొరియర్స్, పింఛన్లు, ఉపాధిహామీ కూలీ డబ్బుల పంపిణీ తదితర సేవలన్నీ స్తంభించాయి. ఉన్నతాధికారులు తమను టార్గెట్ల పేరుతో వేధిస్తున్నారని ఆరోపిస్తూ పోస్టల్ సిబ్బంది నిరసన బాట పట్టిన తెలిసిందే.

- వారంరోజులుగా నిలిచిన పోస్టల్ సర్వీసులు
- అరకొర వేతనంతోనే సరిపెట్టుకుంటున్న పోస్టల్ సిబ్బంది
- ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కరువు
- టార్గెట్ల పేరుతో ఉన్నతాధికారులు వేధిస్తున్నారనే ఆరోపణ
- సమస్యల పరిష్కారానికి నిరసనబాట

❑ భూపాలపల్లి రూరల్

తపాలా శాఖలో పనిచేస్తున్న బ్రాంచి పోస్టుమాస్టర్(బీపీఎం), మెయిల్ క్యారియర్, ప్యాకర్స్, పోస్ట్‌మెన్ నాలుగు విభాగాల్లో గ్రామీణ ప్రాంతాల్లో తపాలా సేవకులు సేవలు అందిస్తున్నారు. వీరిలో బీపీఎం సబ్‌డివిజన్‌లో విధులు నిర్వహిస్తుండగా, డిస్పాచ్ ఏజెంట్లు ఇంటింటికి తిరిగి ఉత్తరాలు పంపిణీ చేస్తారు. మెయిల్ కొరియర్స్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ఉత్తరాలను సేకరించి కార్యాలయానికి చేరవేస్తారు. గ్రామీణ తపాలా సేవకులు కేవలం ఉత్తరాలను అందించడమే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆసరా పింఛన్లు, జాతీయ ఉపాధి హామీ కూలీల డబ్బుల చెల్లింపులు అందిస్తున్నారు. అలాగే వీటితోపాటు సుకన్య సమృద్ధి యోజన పథకంలో ఇంటింటికి తిరిగి ఖాతాలు తెరిపించడం, పుష్కరాల సమయంలో గోదావరి జలాలు విక్రయించడం, భద్రాచలం, తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చే ప్రసాదాలు, క్యాలెండర్లు, డైరీలు విక్రయించడం తదితర సేవలు అందిస్తున్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ..

రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతున్న గ్రామీణ తపాలా సేవకులకు కనీస వేతనాలు రూ.6వేల నుంచి రూ.10వేల వరకు మాత్రమే అందిస్తున్నారు. దీంతో తమ కుటుంబాలు పస్తులుండాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. అలాగే వీరు రోజుకు 3గంటలు మాత్రమే పనిచేయాలని నిబంధనలు ఉన్న 8 నుంచి 10గంటల వరకు పనిచేస్తున్నారు. ఇలా పనిచేసిన తమ సేవలను గుర్తించకుండా అధికారులు తమను టార్గెట్ల పేరుతో వేధింపులకు గురిచేయడం వంటివి జరుగుతున్నాయి. ఈ విధంగా చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతూ సమ్మె బాట పట్టడం జరిగింది.

జీతంలో సగం రవాణాచార్జీలకే..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేస్తున్న కనీసం తమకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో తిరుగుతూ సేవలందిస్తున్న తపాలా సేవకులకు వచ్చే జీతంలో సగం బస్సు, ఆటో చార్జీలకే వెచ్చించాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. అలాగే అనారోగ్యానికి గురై వైద్యం చేయించుకునేందుకు కూడా ఈఎస్ఐ సౌకర్యం లేదు. అదేవిధంగా కనీసం రిటైర్‌మెంట్ తరువాత పింఛన్ కూడా చెల్లింపులు లేవు.

ప్రధాన డిమాండ్లు ఇవీ..

- ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ పేకమిటీ రిపోర్టును వెంటనే అమలు చేయాలి.
- 8గంటలు పనితో సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలి
- కాట్ ఢిల్లీ, చెన్నై బెంచ్ తీర్పులకనుగుణంగా జీడీఎస్‌లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి.


సమ్మెతో బోసిపోయిన గణపురం సబ్ పోస్టాఫీసు

- టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను బలవంతం చేయడం, వేధింపులకు పాల్పడటం మానుకోవాలి.
- ఉద్యోగ భద్రత కల్పించాలి
- ఈఎస్ఐ, పీఎస్ సౌకర్యాలు అందచేయాలి.
- పోస్టుమెన్ ఖాళీలు, జీడీఎస్‌లతో సీనియారిటీ ప్రకారం భర్తీ చేయాలి.
- పోస్టల్ అసిస్టెంట్ పరీక్షలు రాయడానికి జీడీఎస్‌లకు వయో పరిమితి 40ఏళ్లకు పెంచాలి.

ఎస్‌పీఎంతో సమానంగా వేతనాలివ్వాలి



గ్రామీణ తపాలా శాఖలో పనిచేస్తున్న బీపీఎంలకు ఎస్‌పీఎంలతో సమానంగా వేతనాలు చెల్లించాలి. ఎస్‌పీఎం చేస్తున్న సేవలన్నీ చేయడం జరుగుతుంది. వేతనాలు చెల్లించడంలో మాత్రం భారీగా వ్యత్యాసం ఉంటుంది. అలాగే ఉద్యోగభద్రత కూడా లేదు. నిబంధనల ప్రకారం 3గంటలు చేయాల్సిన పనిని 10 నుంచి 12గంటలకు చేస్తున్నాం.

- ఒల్లాల కృష్ణ, బీపీఎం కొండాపూర్

సమాన పనికి సమాన వేతనమివ్వాలి



కేంద్ర ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న ఒకేరకమైన పనికి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. రాజ్యంగ మౌలిక స్ఫూర్తిని తుంగలో తొక్కి తమ పట్ల సమయం లేకుండా ఎక్కువ పనిచేయిస్తూ తక్కువ వేతనాలు చెల్లించడం దారుణం. అలాగే వర్క్‌లోడ్‌ను తీసుకుని తీసుకుని వేతనాలు చెల్లించేలా చూడాలి. అధికారుల వేధింపులు, వెట్టిచాకిరి నానాటికీ పెరిగిపోతుంది. డిమాండ్ల సాధన కోసం సమ్మె బాట తప్పలేదు.

- ఆవుల మహేందర్, పోస్టల్ ప్యాకర్ యూనియన్ నాయకుడు


పోచమ్మమైదాన్‌లో నిరుపయోగంగా ఉన్న రూరల్ జిల్లా నూతన రిజిస్ట్రేషన్ కార్యాలయ భవనం

రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై అద్దెల మోత

"రాజుల సొమ్ము రాళ్ల పాలు" అన్న చందంగా తయారైంది అద్దె భవనాల్లో కొనసాగుతున్న రిజిస్ట్రేషన్ కార్యాలయాల పరిస్థితి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ఉండగా, వాటిలో 10 అద్దె భవనాల్లోనే కొనసాగుతుండటం గమనార్హం. ప్రతినెలా ఈ కార్యాలయాల అద్దె రూపంలో లక్షలాది రూపాయలను సర్కారు ఖజానా నుంచి చెల్లించాల్సి వస్తోంది. లక్షలు, కోట్ల రూపాయల వ్యవహారాలకు వేదికగా నిలుస్తూ ప్రభుత్వ ఖజానాకు ఎంతో ఆదాయాన్ని సమకూర్చుతున్న రిజిస్ట్రేషన్ శాఖకే అద్దెల చెల్లింపులతో గండిపడుతుండటం గమనార్హం. ఆయా కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మిస్తామంటూ ప్రభుత్వం ఇస్తున్న హామీలు నీటిమూటలుగానే మిగులుతున్నాయి.

రిజిస్ట్రేషన్ కార్యాలయాల వారీగా నెలవారీ అద్దెలు(రూ.లలో)

భీమదేవరపల్లి	4,752
స్టేషన్‌ఘన్‌పూర్	3,754
జనగామ	1,625
కొడకండ్ల	2,432
ములుగు	6,210
నర్సంపేట	9,206
పరకాల	3,500
వరంగల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్	64,268
వర్ధన్నపేట	2,343
వరంగల్ రూరల్	16,048

❑ హన్మకొండ టౌన్

ప్రభుత్వాలు మారాయి.. ఏకంగా కొత్త రాష్ట్రమే సిద్ధించింది. అయినా రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన కార్యాలయాలకు సొంత భవనాల మోక్షం దక్కలేదు. దీన్నిబట్టి రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయంపై ఉన్న ఆసక్తి.. వసతుల కల్పనపై లేదని స్పష్టమవుతోంది. ఫలితంగా అరకొర వసతుల నడుమ అద్దె భవనాల్లో రిజిస్ట్రేషన్ శాఖ సిబ్బంది కార్యకలాపాలు కొనసాగించాల్సి వస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 161 రిజిస్ట్రేషన్ కార్యాలయాలుండగా, వాటిలో 50 ఆఫీసులకే శాశ్వత భవనాలు లేవని తెలుస్తోంది. కాగా, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్ కేంద్ర రిజిస్ట్రేషన్ కార్యాలయంతో పాటు మరో 11 సబ్ రిజిస్ట్రేషన్(భీమదేవరపల్లి, స్టేషన్‌ఘనపూర్, జనగాం, కొడకండ్ల, మహబూబాబాద్, ములుగు, నర్సంపేట, పర్కాల్, వరంగల్ రూరల్, వర్ధన్నపేట, ఖిలా వరంగల్) కార్యాలయాలున్నాయి. వీటిలో కేవలం మహబూబాబాద్, ఖిలా వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు శాశ్వత భవనాల్లో కొనసాగుతున్నాయి. వరంగల్ రూరల్ కార్యాలయానికి నూతన భవన నిర్మాణం పూర్తయినప్పటికీ పలు కారణాలు చూపిస్తూ అందులోని ఆఫీసును మార్చలేదు.

అలా మొదలై.. ఇలా ఆగిపోయి..

తెలంగాణ ప్రభుత్వం రెండేళ్ల క్రితం రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు నూతన భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టినట్లు ప్రకటించింది. దీనిపై ఆయా జిల్లాల నుంచి ప్రతిపాదనలు స్వీకరించింది. ఈ క్రమంలోనే వరంగల్ జిల్లా పరిధిలోని శాశ్వత భవనాలు లేని జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయానికి

- ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 కార్యాలయాల్లో 10 అద్దె భవనాల్లోనే..
- ప్రతినెలా లక్షలాది రూపాయల అద్దెలు చెల్లింపు
- ప్రభుత్వ ఖజానాకు గండి
- సొంత భవనాల నిర్మాణంపై చిత్తశుద్ధి కరువు

రూ.1.98 కోట్లు, మిగతా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు రూ.63 లక్షల చొప్పున కేటాయించింది. వరంగల్ రూరల్, ఖిలా వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణాలు ముందుగా ప్రారంభించి పూర్తి చేశారు. మిగతా కార్యాలయాలకు స్థలాల సేకరణ చేస్తున్న క్రమంలో ప్రభుత్వం భవన నిర్మాణాల డిజైన్‌లు మార్చాలనే కారణాన్ని చూపుతూ నిధుల కేటాయింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు శాశ్వత భవన నిర్మాణాలకు బ్రేక్‌పడింది.

కుంటిసాకులతో 'రూరల్' కార్యాలయ మార్పునకు బ్రేక్

వరంగల్ రూరల్ జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రస్తుతం వరంగల్ కొత్తవాడలో కొనసాగుతోంది. ఈ కార్యాలయానికి నూతన భవనాన్ని పోచమ్మమైదాన్‌లో రూ.63లక్షలు వెచ్చించి నిర్మించారు. నిర్మాణం పూర్తయి ఆరు నెలలు దాటినప్పటికీ కార్యాలయాన్ని మార్చకపోవడం గమనార్హం. దీని పరిధిలో జిల్లాల విభజనకుముందు హసన్‌పర్తి, హన్మకొండ, ఆత్మకూరు, గీసుగొండ, సంగెం మండలాలకు చెందిన భూ క్రయవిక్రయాలు జరిగేవి. జిల్లాల విభజన అనంతరం గీసుగొండ, సంగెం మండలాలు మాత్రమే దీని పరిధిలో మిగిలాయి. దీంతో రోజుకు రెండు,మూడు రిజిస్ట్రేషన్‌లు కూడా కావడం లేదని సమాచారం. ఇదే విషయాన్ని కారణంగా చూపుతూ అధికారులు కొత్త భవనంలోకి కార్యాలయాన్ని మార్చడం లేదని తెలిసింది. శాశ్వత భవనం ఉన్నప్పటికీ కుంటిసాకులతో కార్యాలయాన్ని మార్చకపోవడం విమర్శలకు తావిస్తోంది.


అద్దె భవనంలో కొనసాగుతున్న రిజిస్ట్రార్ కార్యాలయం

తగ్గిపోయిన కేయూ పరిధి

❑ కేయూక్యాంపస్ (కాళోజీ జంక్షన్)

- ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలకే పరిమితం
- గణనీయంగా పడిపోనున్న ఆదాయం

కాకతీయ యూనివర్సిటీ పరిధిని ప్రభుత్వం కుదించింది. యూనివర్సిటీ కార్యకలాపాలు ఇక నుంచి ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలకే పరిమితం కానున్నాయి. ఇప్పటివరకు కేయూ పరిధిలో ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాలు వుండేవి. తాజాగా ఇందులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీ పరిధిలోకి పంపించారు. దీంతో కేయూ పరిధి రెండు ఉమ్మడి జిల్లాలకు తగ్గిపోయింది. 1976 అగస్టు 19న ఆవిర్భవించిన కేయూ దినదిన ప్రవర్ధమానం చెందుతూ వచ్చింది. 1985లో కరీంనగర్, ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఉన్నత విద్యను అందించే స్థాయికి చేరింది. 25 విభాగాలతో 45 కోర్సులు అందిస్తున్నది. కేయూలో ప్రస్తుతం 4500 మంది విద్యార్థులు చదువుతున్నారు. 164 మంది పర్మినెంట్ అధ్యాపకులు, 204 మంది ఒప్పంద అధ్యాపకులు, 175 మంది తాత్కాలిక మంది అధ్యాపకులు పనిచేస్తున్నారు. 2008లో కరీంనగర్‌లో శాతవాహన యూనివర్సిటీ ఏర్పాటు కావడంతో 2010లో కరీంనగర్ జిల్లాలో కేయూకు అనుబంధంగా ఉన్న డిగ్రీ, పీజీ, బీఈడీ, ఎంబీఏ కళాశాలలతో పాటు న్యాయ కళాశాలను ఆ వర్సిటీకే మార్పిడి చేశారు. కేయూ పరిధిలోని అనేక కళాశాలలు శాతవాహన పరిధిలోకి మారడంతో పరిధి తగ్గడంతో పాటు ఫీజుల రూపంలో వచ్చే ఆదాయం పడిపోయింది. ఇప్పుడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కళాశాలలు కూడా శాతవాహనకు మారడంతో మళ్ళీ ఆదాయానికి గండి పడే పరిస్థితి ఏర్పడింది.



India's largest trade partner?

Current Affairs & GK

A. Ravi Prakash Reddy
Senior Faculty



1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on…..
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ……
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
3) Hamid Ansari 4) Sumitra Mahajan
5) None of the above

7. Which of the following lines forms border between North Korea and South Korea?
1) 18th Parallel north
2) 28th Parallel north
3) 38th Parallel north
4) 48th Parallel north
5) None of the above

8. Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?
1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
2) The Headquarters of AIIB is in Beijing, China.
3) Jin Liqun (China) is currently President of AIIB.
4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
5) All of the above

9. Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?
1) State Bank of India
2) Punjab National Bank
3) Corporation Bank
4) Bank of India 5) None of these

10. The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the …….
1) World Bank
2) International Monetary Fund
3) World Trade Organisation
4) SAARC 5) None of these

11. Who defeated China's Zulpikar Maimaitiali in the unified WBO Asia Pacific and Oriental Super Middle weight title?
1) Vijender Singh 2) Manoj Kumar
3) Jitender Kumar 4) Gurcharan Singh
5) None of these

12. Match the following?

Author	Book
A. Y.V.Reddy	(i) A Life in Science
B. C.N.R.Rao	(ii) Advice and Descent : My Life in Public Service
C. Arundhati Roy	(iii) Matoshree
D. Sumitra Mahajan	(iv) The Ministry of Utmost Happiness

	A	B	C	D
1)	(i)	(ii)	(iii)	(iv)
2)	(iv)	(iii)	(ii)	(i)
3)	(i)	(iii)	(ii)	(iv)
4)	(ii)	(i)	(iv)	(iii)
5)	(iv)	(i)	(iii)	(ii)

13. The 75th anniversary of the Quit India Movement was observed across the country on ……
1) 7th August 2017 2) 8th August 2017

FOR ALL COMPETITIVE EXAMS

3) 9th August 2017 4) 10th August 2017
5) None of these

14. The Eighth Mekong-Ganga Cooperation Ministerial Meeting (8th MGCMM) was held on 7 August 2017 in..
1) Manila, Philippines
2) Bangkok, Thailand 3) Hanoi, Vietnam
4) Phnom Penh, Cambodia
5) None of these

15. Find the Arundhati Roy's first novel?
1) The God of Small Things
2) The End of Imagination
3) The Cost of Living
4) The Greater Common Good
5) The Algebra of Infinite Justice

16. Usain Bolt, greatest sprinter, belongs to …..
1) South Africa 2) South Sudan
3) South Korea 4) Sierra Leone
5) None of these

17. World's largest Crude Oil importer?
1) China 2) USA 3) India 4) Japan
5) None of these

18. World's largest Crude Oil exporter?
1) Saudi Arabia 2) Russia 3) Iraq
4) Canada 5) None of these

19. India's largest trade partner?
1) China 2) USA 3) UAE
4) Saudi Arabia 5) None of these

20. NABARD has conferred the 'best performance award' for 2016-17 to which regional rural bank?
1) Andhra Pragathi Grameena Bank
2) Karnataka Vikas Grameena Bank
3) Telangana Grameena Bank
4) Kaveri Grameena Bank
5) None of these

21. Who is the author of book "The Adivasi Will Not Dance"?
1) Arundhati Roy
2) Hansda Sowvendra Shekhar
3) Chetan Bhagat 4) Amitav Ghosh
5) None of these

22. Which state has the highest number of elephants, as per the Elephant census report 2017, released by the Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) Karnataka 2) Assam 3) Kerala
4) Tamil Nadu 5) None of these

23. Who is the Union Minister for Environment, Forests and Climate Change?
1) Suresh Prabhu 2) Prakash Javadekar
3) Harsh Vardhan
4) Thawar Chand Gehlot
5) Radha Mohan Singh

24. India's Elephant population as per Elephant Census 2017 released by Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) 27,312 2) 37,312 3) 47,312
4) 57,312 5) None of these

